
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

మంచిర్యాల

మంగళవారం ▪ 1-8-2017

- పంచాయతీల్లో కానరాని ఆన్‌లైన్ సేవలు
- ఆపరేటర్లు లేక నిరుపయోగంగా కంప్యూటర్లు
- ఉన్నచోట నెలల తరబడి జీతాలు కరువు
- పాత పద్ధతిలోనే కార్యకలాపాలు
- ప్రక్రియ కొనసాగుతుందంటున్న అధికారులు

పల్లెల్లో సత్వర పౌరసేవల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఈ- పంచాయతీ' జిల్లాలో పడకేసింది. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వంతో గ్రామీణులకు ఆన్‌లైన్ సేవలు అందని ద్రాక్షలా మారాయి. ఇందుకోసం కొనుగోలు చేసిన కంప్యూటర్లు చాలాచోట్ల అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. పలుచోట్ల ఆపరేటర్లు లేకపోవడం, ఉన్నచోట జీతాలు రాకపోవడంతో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నది. ఇప్పటికీ పాతపద్ధతిలోనే కార్యకలాపాలు సాగుతుండగా, ఏ పత్రం కోసం వెళ్లినా రికార్డులు తిరగేయాల్సిన దుస్థితి నెలకొన్నది.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

← నెన్నెల మండల కేంద్రంలో నిరుపయోగంగా కంప్యూటర్

9



పడకేసిన e పాలన!



బెల్లంపల్లి ఠాణా ఎదుట కాంగ్రెస్ నేతలు

కాంగ్రెస్ నేతల అరెస్ట్

- సిరిసిల్ల తరలివెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి..

19

నిర్లక్ష్యానికి పరాకాష్ఠ!



ప్రారంభానికి నోచుకోక పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్న కొత్త భవనం

ఇది దండేపల్లి మండలం కొండాపూర్‌లోని ప్రాథమిక పాఠశాల భవనం. 2011లో రూ.10.6 లక్షలతో నిర్మించి నేటికీ ప్రారంభించకుండా వదిలేశారు! బోరు వేసినా మోటార్ బిగించకపోవడంతో ఆరేళ్లుగా అటువైపు కన్నెత్తిచూడడం లేదు. దీంతో 30 మంది విద్యార్థులు రెండు గదుల శిథిల భవనంలోనే బిక్కుబిక్కుమంటూ చదువుకుంటున్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ఇది పరాకాష్ఠ కాగా, ప్రజాధనం అంటే లెక్కలేనితనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

◆ దండేపల్లి



పాత పాఠశాల తరగతి గదిలో ఊడుతున్న పెచ్చులు

అక్కడ వృథా.. ఇక్కడ వ్యథ..

9

'అక్షరాలా' అరవై రోజులు!



- నేటి నుంచి పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం
- ఒకటి మొదలు తొమ్మిదోతరగతి విద్యార్థులకు బేసిక్స్‌పై అవగాహన
- అక్షరాల నుంచి లెక్కల వరకు ప్రత్యేక బోధన
- ఎస్సీఈఆర్టీ కార్యచరణ ప్రణాళిక
- రెండు నెలల్లో పేపర్ చదివే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం

◆ మంచిర్యాల టౌన్

2

ఇంటర్వ్యూ INTERVIEW

ఉపాధిహామీ కింద వైకుంఠదామాలు

- రాథోడ్ రాజేశ్వర్, గ్రామీణాభివృద్ధి అధికారి, ఆదిలాబాద్ జిల్లా



ఉట్నూర్ : ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వైకుంఠ దామాలు(శ్మశానాలు) నిర్మిస్తామని, ఇప్పటికే ఉన్నవాటిని అభివృద్ధి చేస్తామని ఆదిలాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రాథోడ్ రాజేశ్వర్ తెలిపారు. ఈ మేరకు 'ఆంధ్రజ్యోతి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్ర : శ్మశాన వాటికల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యాయా?

జ : ప్రభుత్వం వైకుంఠదామాల పేరిట శ్మశాన వాటికలను అభివృద్ధి చేస్తున్నది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలోని 30 గ్రామాల్లో వైకుంఠదామాల కోసం నిధులు మంజూరు చేసింది. ఒక్కోదానిని రూ. 10.50 లక్షల ఉపాధి నిధులతో నిర్మించబోతున్నాం. ఉట్నూర్ మండలంలో ఉట్నూర్, లక్కారం, నాగాపూర్‌లో వైకుంఠదామాల కోసం స్థలాలు గుర్తించాం.

ప్ర : జిల్లాలో ఎంత మంది ఉపాధి కూలీలు ఉన్నారు ? బ్యాంకు ఖాతాలతో ఆధార్ అనుసంధానం పూర్తయిందా?

జ : జిల్లాలో 3.25 లక్షల మంది ఉపాధి కూలీలున్నారు. కూలీలందరి ఖాతాలను ఆధార్‌తో అనుసంధానించే ప్రక్రియ జరుగుతున్నది. ఇది పూర్తయితే సొమ్మును నేరుగా కూలీల ఖాతాల్లో జమచేస్తాం.

ప్ర : ఉపాధి కూలి చెల్లింపుల్లో ఇబ్బందులు తొలగిపోయాయా?

జ : పెద్దనోట్లు రద్దు సమయంలో కొంత ఇబ్బంది జరిగింది. ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందీ లేదు. రూ.4.91 కోట్ల నిధులు చెల్లింపులకు సిద్ధంగా ఉన్నాయి. గత గురువారం ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా రూ.45 లక్షలు పంపిణీ చేశాం.

ప్ర : పాఠశాలల్లో వంటగదులు, మరుగుదొడ్ల నిర్మాణం ఎక్కడిదాకా వచ్చింది?

జ : ఉపాది హామీ పథకం కింద పాఠశాలల్లో 297 వంటగదులు, వంద మరుగుదొడ్లు నిర్మించనున్నాం. ఒక్కో మరుగుదొడ్డికి రూ.2.10 లక్షలు, ఒక్కో వంట గదికి (మొదటి రకం) రూ.2 లక్షలు, రెండోరకపు వంట గదులను రూ.2.5 లక్షలతో నిర్మిస్తున్నాం. ఒకోక్కదానికి మొదటి రకానికి రెండు లక్షలు, రెండవ రకానికి 2.50 లక్షలతో చేపట్టడం జరుగుతుంది.

ప్ర : జిల్లా వ్యాప్తంగా ఎన్ని పశువుల పాకలు నిర్మించనున్నారు ?

జ : జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో 20 చొప్పున పశువుల పాకలు మంజూరు చేస్తున్నాం. ఒక్కో పాకకు రూ.51 వేలు చెల్లిస్తున్నాం.

'అక్షరాలా' అరవై రోజులు!

- నేటి నుంచి పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం
- ఒకటి మొదలు తొమ్మిదోతరగతి విద్యార్థులకు బేసిక్స్‌పై అవగాహన
- అక్షరాల నుంచి లెక్కల వరకు ప్రత్యేక బోధన
- ఎస్సీఈఆర్టీ కార్యచరణ ప్రణాళిక
- రెండు నెలల్లో పేపర్ చదివే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం



ప్రధానోపాధ్యాయులకు శిక్షణ(ఫైల్)

మంచిర్యాల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రాథమిక అంశాలపై కనీస అవగాహన కల్పించే లక్ష్యంతో 'స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యూకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ)' రూపొందించిన ప్రణాళిక నేటి నుంచి అమల్లోకి రానున్నది. ఇందులో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుంచి ఒకటి మొదలు తొమ్మిదో తరగతి విద్యార్థులకు అభ్యసనాభివృద్ధి కార్యక్రమం పేరుతో పూర్వపుస్థాయిలో శిక్షణ ఇవ్వనుంది. తెలుగు, ఆంగ్లం, గణితంపై ప్రాథమిక స్థాయిలో అన్ని అంశాలను నేర్పించనున్నారు. అ, ఆలు మొదలు కొని చిన్న చిన్న ఆంగ్ల పదాలు, కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం నేర్పించడంతోపాటు 60 రోజుల్లో దిన పత్రికలు చదవగలిగే స్థాయికి విద్యార్థులను తీసుకెళ్లాలనే లక్ష్యంతో అధికారులు ముందుకెళ్తున్నారు. ఇందుకు సంబంధించి గత నెల 4 నుంచి 7వ తేదీ వరకు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వగా 19న జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్‌లకు ట్రైనింగ్ తరగతులు నిర్వహించారు. 25 నుంచి 28వ తేదీ వరకు స్కూల్ కాంప్లెక్స్‌లలోని ఉపాధ్యాయులందరికీ అభ్యసనాభివృద్ధి కార్యక్రమంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం కోసం విద్యాశాఖ ప్రత్యేకంగా రోజువారీ తరగతుల చార్ట్‌ను తయారుచేసి, ఉపాధ్యాయులకు అందజేసింది. గణితంలో రాత లెక్కలతోపాటు భిన్నాలు, కొలతలు, రేఖాగణితానికి చెందిన కనీస సామర్థ్యాల గురించి బోధించాల్సి ఉంటుంది. తెలుగులో చిన్న వ్యాసాల ఆధారంగా సంభాషణలు, కథలను రాయగలగడం, ధారాళంగా చదవడం నేర్పించాల్సి ఉంటుంది.

● పాఠ్యపుస్తకాలకు అదనంగా...

వివిధ తరగతుల విద్యార్థులకు పాఠ్యపుస్తకాల బోధనతోపాటు అదనంగా ఈ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. నేటి విద్యార్థులకు 9వ తరగతి పూర్తి చేసినా కనీసం తెలుగులో రాయడం, చదవడం రాని పరిస్థితులు నెలకొన్నాయి. ఆంగ్లంలో అయితే పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పెద్ద, చిన్న అక్షరాలకు కూడా తేడా తెలియని విద్యార్థులు ప్రస్తుతం తారసపడుతున్నారు. అలాగే చిన్న చిన్న లెక్కలు కూడా రాక కిరాణ దుకాణాలు, కూరగాయల మార్కెట్లో కొనుగోళ్లు చేయలేపోతున్నారు. దీనిని అధిగమించేందుకు రాష్ట్ర విద్యాశాఖ అభ్యసనాభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి రోజూ ఉదయం నాలుగు పీరియడ్లు పాఠ్యాంశాలు బోధిస్తుండగా మధ్యాహ్నం నాలుగు పీరియడ్లు అభ్యసనాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు. 60 రోజుల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో పదోతరగతి విద్యార్థులను మినహాయించారు.

● పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు...

ప్రత్యేక శిక్షణ తరగతులను పర్యవేక్షించేందుకు జిల్లాలవారీగా జిల్లా విద్యాశాఖ అధికారి నేతృత్వంలో రిసోర్స్ పర్సన్‌లు, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులను బృందాలుగా నియమించారు. వారి దైనందిన కార్యక్రమాలతోపాటు అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఆ సమయంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అవసరమైన సూచనలు, సలహాలను ఈ బృందాలు అందజేస్తుంటాయి. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు వారి నైపుణ్యం పరిక్షేందుకు మధ్య మధ్యలో పరీక్షలు నిర్వహిస్తారు. చివరగా 60 రోజుల శిక్షణ పూర్తికాగానే తుదిపరీక్ష నిర్వహించి విద్యార్థుల అభివృద్ధిని సంబంధిత రిసోర్స్ పర్సన్‌లు ఎస్సీఈఆర్టీకి పంపించాల్సి ఉంటుంది. అభ్యసనాభివృద్ధి కార్యక్రమం నిర్వహించేందుకు పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని విద్యాశాఖ పంపిణీ చేసింది. స్నేహబాల కార్డులు, వర్ణమాల, గుణింతాలు, పదజాల పట్టికలు, ఎక్కాల పుస్తకాలు, సంఖ్యాకార్డులను అందజేశారు.

● సిలబస్‌కు ఆటంకం...

అభ్యసనాభివృద్ధి కార్యక్రమం వల్ల పెద్ద తరగతుల సిలబస్‌కు ఆటంకం కలిగే అవకాశాలున్నట్లు పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. కేవలం ఉదయం నాలుగు పీరియడ్లు బోధిస్తే నిర్ణీత సిలబస్ పూర్తికాదనేది వారి అభిప్రాయం. విద్యార్థులకు ప్రాథమిక స్థాయినుంచి అవగాహన కల్పించడం అవసరమే అయినప్పటికీ సిలబస్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నారు.

తప్పనిసరిగా నిర్వహించాలి

- డి. రాజేశంగౌడ్, స్టేట్ రిసోర్స్ పర్సన్, జిల్లా నోడల్ అధికారి



శిక్షణ పొందిన విధంగా ఉపాధ్యాయులు తమ పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధి కార్యక్రమాలను తప్పనిసరిగా నిర్వహించాలి. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం విద్యార్థుల స్థాయిని ఎప్పటికప్పుడు పరీక్షించి రిపోర్టును విధిగా అందజేయాలి. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంది. వారానికి ఒకసారి ప్రధానోపాధ్యాయుడు పిల్లల ప్రగతిని తెలుసుకోవాలి. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించాలి.

ఆధ్యాత్మికం

స్వామిని స్మరిస్తూ ఆలయంలో ప్రదక్షిణ చేయాలి

- గంగారపు వంశీకృష్ణ శర్మ, నస్పూర్ కాలనీ



నస్పూర్ : ఆలయంలో దైవ దర్శనానికి వెళ్ళాలనుకున్నప్పుడు స్వామి వారిని స్మరిస్తూ ముందుగా ప్రదక్షిణలు చేపట్టాలి. ఈ సమయంలో తొందర పడవద్దు. ఏ ఆలయానికి వెళ్ళినా దర్శనానికి ముందుగా 11, 21, 108 ప్రదక్షిణలు భక్తులు చేస్తారు. ప్రదక్షిణలో "ప్ర" అనే అక్షరం పాపాలను నాశనం, "ద" అనగా కోరికలు తీర్చుమని, "క్షి" అన్న అక్షరం మరు జన్మలో మంచి జన్మ ఇవ్వమని "ణ" అనగా అజ్ఞానం పారద్రోలి ఆత్మజ్ఞానం ఇవ్వమని గుడిలో భగవంతుడి చుట్టూ తిరిగే చుట్టూ "ప్రదక్షిణం" కు అర్థం. అదే నవ గ్రహాల చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు చేస్తారు. మనస్సును ప్రశాంత పరిచి స్వామిని మనస్సులో ధ్యానిస్తూ మంత్రం, అష్టోత్తరం, ఇవీ రాని వారు స్వామి నామ జపం చేస్తూ ప్రదక్షిణలు చేయాలి. స్వామి వారి నామ జపం చేస్తూ భక్తితో దైవం చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ప్రదక్షిణలు చేస్తున్న సమయంలో మౌనంగా స్వామిని స్మరించాలి. ఆలయంలోని గర్భగుడిలో దేవత విగ్రహం ఉంటుంది. ప్రతి నిత్యం పురోహితులు జరిపే అర్చనలలోని మంత్రాల ద్వారా ఆ మంత్రాలలో ఉండే శక్తిని విగ్రహం కిందనున్న యంత్రం ఆ శక్తిని గ్రహించి ఆ శక్తి ద్వారా మన కోర్కెలను తీరుస్తుంది. దైవదర్శనానికి వెళ్ళినప్పుడు మన మది నిండా భగవంతుడి రూపమే నింపి నిధానంగా ప్రదక్షిణలు చేసి స్వామి కృపకు పాత్రులు కావాలి. ఎక్కువ ప్రదక్షిణలు చేసినట్లతే స్వామి వారు కరిణించి కోర్కెలను తీర్చుతాడని భక్తుల విశ్వాసం.

Employee Voice

ఉద్యోగి వాయిస్

ఉద్యోగోన్నతులు కల్పించాలి

- ఎం.శ్రీనివాస్, టీటీయూ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి



మందమర్రి : ఉమ్మడి సర్వీస్ రూల్స్‌లో భాగంగా వెంటేనే ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తిచేసి, ఉద్యోగోన్నతులు కల్పించాలి. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బదిలీలు లేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాల ఏర్పాటు నేపథ్యంలో భార్యాభర్తలు వేర్వేరు జిల్లాల్లో పనిచేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఉమ్మడి జిల్లా బదిలీలు, సాధారణ బదిలీలు చేపట్టిన తర్వాతే ఉద్యోగోన్నతులు కల్పిస్తే ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుంది. బదిలీలు చేపట్టకుండా ఉద్యోగోన్నతులు కల్పిస్తే పట్టణాల్లో పనిచేసేవారు పట్టణాల్లోనే, గ్రామాల్లో పనిచేసేవారు గ్రామాల్లోనే ఉంటారు. దీని వల్ల ఎన్నో సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాల్లో పనిచేస్తున్న వారికి నష్టం జరుగుతుంది. ఉద్యోగ విరమణకు దగ్గర ఉన్న ఉపాధ్యాయుల్లో నిరాశానిస్పృహలు అలుముకుంటాయి. ఇదే విషయాన్ని మా ఉపాధ్యాయ సంఘానికి, జిల్లా విద్యాధికారికి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి విన్నవిస్తున్నాం.

కూలీని మింగిన ఇసుక దందా

● ట్రాక్టర్ కింద పడి యువకుడి దుర్మరణం



మృతి చెందిన వాజీద్

ఆసిఫాబాద్ : ఇసుక అక్రమ దందా ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. కుమరం భీం జిల్లా ఆసిఫాబాద్ సమీపం గుండివాగులో సోమవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ కింద పడి ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన వాజీద్(20) అనే కూలీ అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. బంధువులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన వాజీద్ దినసరి కూలీపై గుండివాగులో ఇసుక లోడింగ్ పనిచేసే వాడు. రోజులాగే సోమవారం ఉదయం కూలీకి వెళ్లిన వాజీద్ లోడింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో ఖాళీగా ఉన్న ఓ ట్రాక్టర్ కింద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఇది గమనించని డ్రైవర్ ట్రాక్టర్‌ను వెనక్కి తీయడంతో నిద్రిస్తున్న వాజీద్ పైనుంచి ట్రాక్టర్ వెళ్లి అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా వాజీద్ తండ్రి యాకూబ్‌కు కొద్ది కాలం క్రితం పక్షవాతం సోకడంతో అతని కుటుంబమంతా వాజీద్‌పైనే ఆధార పడి ఉంది. చేతికంది వచ్చిన కొడుకు తిరిగి రాని లోకాలకు వెళ్లడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సంఘటనకు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పారిపోయాడు. అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఈ ట్రాక్టర్ గుండి గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధిగా భావిస్తున్నారు. స్థానిక ఎస్సై చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. కాగా సాయంత్రం బాధత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మృతుడి బంధువులు హైదరాబాద్- నాగ్‌పూర్ అంతర్రాష్ట్ర రహదారిపై అంబేద్కర్ చౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎస్‌హెచ్‌ఓ సతీష్‌కుమార్ అక్కడికి చేరుకుని మృతుడి బంధువులకు నచ్చజెప్పడంతో వారు ఆందోళన విరమించారు.

చోరీలకు పాల్పడుతున్న ఒకరి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ నాగేందర్‌గౌడ్

కాగజ్‌నగర్: పలు చోట్ల చోరీలకు పాల్పడిన ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగేందర్‌గౌడ్ తెలిపారు. రామగుండంకు చెందిన కొయ్యడ పోశం పలు దొంగతనాలు, దోపిడీ కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని చెప్పారు. కాగా కొన్ని సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకుని విచారించటంతో గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు తహసిల్దార్ రాంమోహన్ రావు ఎదుట బైండోవర్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

‘అమలుకు నోచుకోని టీఆర్‌ఎస్ హామీలు’

ఆసిఫాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్‌ఎస్ పాలనలో గడిచిన మూడేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతి రోజు రోజుకు పెరిగి పోతున్నదని చెప్పారు. ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల్లో టీఆర్‌ఎస్ నాయకులే ఇసుక అక్రమ దందాలను చేపడుతున్నారని అన్నారు. దీనికి రెవెన్యూ అధికారులు వత్తాసు పలుకుతున్నారని తెలిపారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనుల్లో భారీగా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజలే వారికి గుణపాఠం చెబుతారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కాండ్రె విశాల్, జిల్లా కార్యదర్శి సుదర్శణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటర్ సైకిల్ ఢీకొని ఒకరి మృతి



గుంపుల ఓదెలు మృతదేహం

బెల్లంపల్లి టౌన్ : పట్టణంలోని రెండవ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల గంగారాంనగర్, గాంధీనగర్,ప్రధాన రహదారిపై ఆదివారం రాత్రి మోటర్ సైకిల్ ఢీ కొని ఒకరు మృతి చెందాడు. 2వ టౌన్ ఎస్‌హెచ్‌ఓ సురేష్ కథనం ప్రకారం... గంగారాంనగర్‌కు చెందిన గుంపుల ఓదెలు (40) అనే వ్యక్తి గంగరాంనగర్ నుంచి రోడ్డుపై ఆదివారం రాత్రి 9:30గంటల ప్రాంతంలో నడుచు కుంటూ వెళ్తున్నాడు. గాంధీనగర్‌కు చెందిన ఎం శ్రావణ్ అనే వ్యక్తి అతివేగంతో మోటర్ సైకిల్ (ఏపీ1ఏం 4119)పై వచ్చి ఢీకొనడంతో ఓదెలు తలకు తీవ్ర గాయడం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన భర్తను పొట్టన పెట్టుకున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మృతుడి భార్య మల్లేశ్వరి, కొడుకు సాయి, మల్లేశ్వరి తల్లిదండ్రులు కోటపర్తి లక్ష్మి, పోశం శ్రావణ్ ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. రెండు గంటల పాటు వారు మృత దేహంతో ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానికులు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

రుబెల్లా వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సునీల్‌రావు



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ సునీల్‌రావు

సిర్పూర్(టి): ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 20 వరకు నిర్వహించే రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీపై ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ సునీల్‌రావు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో రుబెల్లా వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా వ్యాక్సిన్‌ను తొమ్మిది నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వేయనున్నామని చెప్పారు. విద్యార్థులు జ్వరంతో గానీ, ఇతర ఏ కారణాలతో బాధపడుతున్నట్లయితే వారికి రెండో విడతలో వేయాలన్నారు. ఈ వ్యాక్సిన్ వేయడం ద్వారా భవిష్యత్‌లో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. నెల రోజుల పాటు నిర్వహించే రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ వైద్యులు వివేక్ పరదేశి, పీహెచ్‌సీ వైద్యురాలు విద్యావతి, ఆరోగ్య సిబ్బంది రవిదాస్, నాగమణి, నర్సయ్య, రాజమౌళి, ఏఎన్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు పోరాడుతాం

● బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి రావి శంకర్



మాట్లాడుతున్న బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావి శంకర్

కాగజ్‌నగర్: భవన నిర్మాణ కార్మికుల సంఘం హక్కుల సాధనకు పోరాడుతామని బీఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లూరి రావి శంకర్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలో భవన నిర్మాణ కార్మికుల ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల సాధన కోసం దశల వారిగా పోరాటం చేస్తున్నామన్నారు. ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు పక్కా ఇళ్లు కట్టించాలని అన్నారు. కార్మికుల పిల్లలకు ప్రత్యేకంగా స్కాలర్ షిప్‌లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పని ముట్ల కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లోల భట్టాచార్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గతంలో పలుమార్లు అధికారులకు కూడా వినతి పత్రాలు కూడా ఇచ్చినట్టు తెలిపారు. ఇంత వరకు ఎలాంటి స్పందన రాలేదన్నారు. త్వరలోనే రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేపడుతామని తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మి సంఘం నాయకులు అన్నం రాజన్న, నానాజీ, పెంటు, మల్లేష్, బీజేపీ నాయకులు జిలుకర పోచయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఆగా పట్టణంలో భవన నిర్మాణ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక బీఎంఎస్ కార్యాలయం నుంచి ప్రారంభమై పట్టణ పలు వీధుల గుండా సాగింది. అనంతరం స్థానిక సహాయ కార్మిక శాఖ అధికారికి పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, సభ్యులు, కార్మికులు, బీఎంఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించాడని కూరగాయల వ్యాపారుల ఆందోళన

బెల్లంపల్లి టౌన్ : పట్టణంలోని కూరగాయల వ్యాపారులు 1వ టౌన్‌కు చెందిన కానిస్టేబుల్ సమస్యపై ఫిర్యాదు చేసేందుకు వెళ్లితే దురుసుగా ప్రవర్తించాడని పేర్కొంటూ కాంటా చౌరస్తాపై బైఠాయించి ఆందోళనకు దిగారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ స్థానికంగా తాము కూరగాయలు అమ్ముకుంటూ పొట్ట పోసుకుంటున్నామని చెప్పారు. అయితే స్థానికేతరులు రోడ్లపై కూరగాయలు అమ్మకోవడంతో వ్యాపారులకు నష్టం వాటిల్లు తుందని అన్నాఉ. ఈ విషయమై తాము పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని చెప్పారు. ఈ విషయమై పోలీసులు తమను స్టేషన్‌కు పిలిపించారని అన్నారు. దీంతో సమస్యను చెప్పుకునేందుకు వెళ్ల గా కానిస్టేబుల్ తమపై దురుసుగా ప్రవర్తించాడని తెలి పారు. అతనిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై గంగరాజగౌడ్ అక్కడికి చేరుకొని నచ్చజెప్పారు. దీంతో వారు ఆందోళన విరమించారు.



రహదారిపై ఆందోళన చేస్తున్న కూరగాయల వ్యాపారులు

గోడ ప్రతుల విడుదల

రెబ్బెన : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఆధ్యర్యంలో సేవ్ ఇండియా , చేంజ్ ఇండియా పేరిట గోడ ప్రతులను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవీందర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా , ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై పట్టించుకోవడం లేదన్నారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అమలు చేయాలని సంక్షేమ వసతి గృహాలలో సౌకర్యాలు మెరుగు పరచాల్సిందిగా డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కామన్ విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వీటి సాధనకు పోరాడుతామని చెప్పారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి సాయికిరణ్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు

ఉచిత గ్రహణ మొర్రి శస్త్ర చికిత్సను వినియోగించుకోవాలి

● కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం : గ్రహణ మొర్రి ఉన్నవారు ఉచిత శస్త్ర చికిత్సను వినియోగించుకోవాలని కలెక్టర్ ఆర్వీ కర్ణన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తేదీ శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో అకార్ ఆశ ఆసుపత్రి వారి ద్వారా పేదలకు పాంప్లేట్‌లో తెలిపిన ప్రకారం ఉచిత శస్త్ర చికిత్స, ప్లాస్టిక్ సర్జరీ నిర్వహించబడుతుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

‘విద్యా సంస్థల్లో ఫీజులను నియంత్రించని ప్రభుత్వం’

నస్పూర్: తెలంగాణ ఏర్పాటు తర్వాత అన్ని విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ ఉంటుందని ఆశించిన వారందరికి నిరాశే మిగిలిందని, ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడి మరింత ఎక్కువైందని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి తోట రాజేశ్ అన్నారు. నస్పూర్ మండలం నస్పూర్ కాలనీలో సోమవారం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా రాజేశ్ మాటడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అద్యక్షుడు నిలేష్, కార్యదర్శి వెంకటేశ్, నాయకులు సాయి, అనిల్, రమేశ్ పాల్గొన్నారు.

‘కుమ్మరి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి’

మంచిర్యాల క్రైం : రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరి కులస్తులను ఆదుకోవాలని ఆ సంఘం జిల్లా అద్యక్షుడు కొత్తపల్లి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుమ్మరి కులస్తులు సమాజంలో చాలా వెనుకబడి ఉన్నారని, కుమ్మరులను బీసీ-బీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంగాధరి, తిరుపతి, శ్రీనివాస్, రమేశ్ ప్రసాద్, స్వామి, కుమారస్వామి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

లక్షెట్టి పేట: గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మంచిర్యాల ఆర్‌డీఓ ప్రతాప్‌కుమార్ అధ్యాపకులకు సూచించారు. సోమవారం ఆయన లక్షెట్టిపేటలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను అకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్‌డీఓ వెంట తాహసీల్దార్ శ్రీనివాస్ వున్నారు.

పట్టాలు ఇవ్వాలని అఖిలపక్షం రాస్తారోకో

నస్పూర్: ప్రభుత్వం సింగరేణి ప్రాంతాల్లోని స్థలాల్లో నివాసం ఉంటున్న వారందరికీ పట్టాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం సీసీసీ కార్నర్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో జరిపారు. దీంతో ఇరువైపుల భారీగా వాహనాలు నిలిచిపోయాయి. సీసీసీ ఎస్సై దత్తాత్రి చేరుకుని ఆందోళనకారులకు నచ్చజేప్పి రాస్తారోకోను విరమింపజేశారు. ఆందోళనలో బీజేపీ జిల్లా అద్యక్షుడు మల్లారెడ్డి, నాయకులు కర్ణ శ్రీదర్, ఆకుల విష్ణువర్ధన్, రాజిరెడ్డి, అగల్‌డ్యూటి రాజు, పిట్టల రవి, దాస్యనాయక్, సీపీఐ నుంచి జోగుల మల్లయ్య, రవి, చంద్రశేఖర్, శంకర్, నగేశ్, తెలుగుదేశం నుంచి తలారి రాజు, మల్లేశ్, కిరణ్, కాంగ్రెస్ తరుపున మోతె కనకయ్య, పీడిఎస్‌యూ నుంచి తోట రాజేశ్, న్యూడెమోక్రసీ నుంచి కొండపర్తి శంకర్, లహరిక, బాపు తదితరులు పాల్గొన్నారు.

యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

● లక్షెట్టిపేట సబ్ జైలర్ గణేష్

మంచిర్యాల రూరల్ : యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి దిశగా కృషి చేయాలని లక్షెట్టిపేట సబ్ జైలర్ టీ గణేష్ పేర్కొన్నారు. సోమవారం హాజీపూర్ మండలంలోని దొనబండ గ్రామంలో ఏర్పాటు చేసిన సిటిజన్ చాట్ అవగాహన సదస్సును ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జైళ్ల శాఖ కూడ ప్రజల వద్దకు వెళ్లి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు.కార్యక్రమంలో హాజీపూర్ ఎస్సై తహసినోద్దీన్, సర్పంచ్ జాడి సత్యం, ఎంపీటీసీ బేతు రమాదేవి, నాయకులు కోట అంజాగౌడ్, వెంకటస్వామి, సంతోష్ గౌడ్, సతీష్, భూమయ్య పాల్గొన్నారు.

‘అక్షరాస్యత పరీక్షను విజయవంతం చేయాలి’

లక్షెట్టి పేట: ఆగస్టు 20న సాక్షరభారత్ ఆద్వర్యంలో జరిగే జాతీయ సార్వత్రిక అక్షరాస్యత పరీక్షను విజయవంతం చేసేల మండల, గ్రామ సమన్వయకర్తలు కృషిచేయాలని లక్షెట్టిపేట ఎంపీడీఓ రాంప్రసాద్ కోరారు. సోమవారం మండల సమావేశం మందిరంలో ఎన్‌ఐఓఎస్ పరీక్షపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ ఆర్ ప్రకాశం, మండల కో-ఆర్డినేటర్ కూడెల్లి అశోక్, గ్రామసమన్వయకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు చెక్ అందజేత

మంచిర్యాల టౌన్: మంచిర్యాల పీఏసీఎస్ సభ్యుడు అగ్గు సత్తయ్య కుటుంబ సభ్యులకు ఒక లక్ష రూపాయల ఇన్సూరెన్స్ చెక్‌ను సోమవారం సంఘ అధ్యక్షుడు చుంచు ఆనందం, డీసీఓ సంజీవరెడ్డి, ఏడీసీసీ బ్యాంకు మేనేజర్ సృజన్‌లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, డైరెక్టర్లు బి రాజలింగు, ఎస్ కుటుంబరావు, సీపిరిశెట్టి భీమయ్య, బి మల్లయ్య, సీఈఓ పెంట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

● సిరిసిల్ల సభకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

జన్నారం : సిరిసిల్ల సభకు వెళ్లకుండా పోలీసులు మండల కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి అదుపులో ఉంచారు. సిరిసిల్ల మహాసభకు వెళ్తున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎస్సై ప్రసాద్ వారి వాహనాన్ని అడ్డుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి అనంతరం వదిలేశారు. సిరిసిల్ల సభకు అనుమతులు లేవని, ఎక్కడి కార్యకర్తలు అక్కడనే అదుపు చేసే యత్నం చేయగా కాంగ్రెస్ నాయకులు రియాజోద్దీన్, పేరం శ్రీనివాస్, బెంజ్‌మన్, ప్రభుదాస్‌లను పోలీసులు అదుపులో ఉంచుకొని సాయంత్రం వదిలేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం నియంతగా వ్యవహరిస్తోందన్నారు. దేశంలో బావస్వేచ్ఛ ఉందని, ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తూ దురహంకారంతో వ్యవహరిస్తోందని, రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.


కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసిన దృశ్యం

మంచిర్యాల టౌన్: చలో సిరిసిల్ల బహిరంగ సభకు వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను మంచిర్యాలలో పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి, స్టేషన్‌కు తరలించారు.

సిరిసిల్ల సభకు కాంగ్రెస్ జాతీయ నాయకురాలు మీరాకుమార్ హాజరవుతున్నందున సభను విచ్చిన్నం చేసేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. మంచిర్యాలలలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగల దయానంద్, పట్టణ అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సుంకి సత్యం, మాజీ పట్టణాధ్యక్షుడు బుద్దార్ధి రాంచందర్, నాయకులు రమేష్ నాయక్, అంకం నరేష్, పడాల శ్రీనివాస్, యూత్ నాయకకులు అబ్దుల్ మన్నన్, సాయిరాం, నరేందర్, రాహుల్‌గాంధీ బ్రిగేడ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎండి ముజాహిద్, నాయకులు బైర్నేని రాజేష్, సాధిక్, వసీం తదితరులను పోలీసులు ముందస్థుగా అరెస్టుచేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడిచిపెట్టారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఎమ్మెల్యే దివాకర్‌రావ్

లక్షెట్టి పేట: తెలంగాణలోని ప్రతి పల్లె సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే దివాకర్‌రావ్ పేర్కొన్నారు. లక్షెట్టిపేట మండలంలోని పలు గ్రామాలలో సుమారు 60లక్షల నిధులతో చేపట్టిన పలు పనులను ఎమ్మెల్యే దివాకర్‌రావ్ స్థానిక నాయకులతో కలిసి సోమవారం ప్రారంభించారు. మండలంలోని చందారం గ్రామంలో సీసీరోడ్డు, కొత్తూరులోని శ్మశానవాటిక పనులకు భూమిపూజ చేశారు. అనంతరం మండలంలోని మోదెల గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంబించిన అనంతరం వాటర్‌ట్యాంకు నిర్మాణం పనులు, కమ్యూనిటీ హాల్, పలు సీసీరోడ్లను ప్రారంబించారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్ల చంద్రయ్య, వైస్ ఎంపీపీ పాదం శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు జైనేని సత్తయ్య, లచ్చన్న, శ్రీనివాస్, ఎంపీటీసీలు అనుమాల్ల పద్మ, షాహిద్, సీడీపీఓ కళావతి, ఎంఈఓ రవీందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.


కొత్తూర్‌లో శ్మశానవాటికకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

జన్నారం : మండలంలోని సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు సోమవారం ఖానాపూర్ ఎమ్మెల్యే ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు ఇప్పటి వరకు సీఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న ప్రతీ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేశ్వరి సత్యం, టీఆర్‌ఎస్ మండల అద్యక్ష కార్యధర్శులు రాజారాంరెడ్డి, జాడి గంగాధర్, ఎంపీడీఓ శివకృష్ణ, తహసీల్దార్ మనోహర్, టీఆర్‌ఎస్ నాయకులు ఫసిఉల్లా, భరత్‌కుమార్, మున్వర్, జనార్ధన్, సంపత్, సత్యం, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు



జన్నారం : మండల కేంద్రంలోని పొన్కల్ గ్రామ పంచాయతీలో గల సుందరయ్య కాలనీలో మంచినీటి వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నామని సోమవారం మహిళలు ఖాళీ బిందెలతో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో నీటి వసతి లేదని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని, పైపులైన్‌లు చెడిపోయి నీరు అందక వర్షాకాలంలోనే త్రాగు నీటి సమస్య ఎదుర్కొంటున్నామని, దాహర్తి తీర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మగ్గిడి జయ, మంజుళ, భీమ్‌భాయ్, పావని, యశోద, ప్రమీళ, లలిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● **స్పందించిన అధికారులు..**

రాస్తారోకో చేస్తున్నారన్న సమాచారం తెలుసుకున్న ఎంపీడీవో శివకృష్ణ, ఈవోపీఆర్‌డీ, ఈవో రాములను కాలనీకి పంపించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించడంతో మంచి నీటి సమస్య తీర్చేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే పైప్‌లైన్ ద్వారా నీరు అందిస్తున్నామని, నీటి సమస్యల లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

‘పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి’

దండేపల్లి : ఎస్సీల వర్గీకరణ బిలును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని ఎంఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు మురళీకృష్ణ, ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ తగారపు సత్తయ్య అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దండేపల్లిలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు చేపట్టారు. ఈదీక్షను మాజీ జడ్పీటీసీ మంద రాజయ్య ప్రారంభించారు. వీరికి మ్యాదరిపేట ఎంపీటీసీ చొప్పదండి రమేష్ మద్దతు పలికారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్లు జిల్లాపెల్లి వెంకటేష్, దుమ్మల్ల కోండయ్య, నాయకులు ఓరుగంటి రాజలింగు, కొల్లూరి సతీష్, రమేశ్, సంపత్, బుచ్చయ్య, శ్రీనివాస్, బానయ్య, లచ్చయ్య ఉన్నారు.

లక్షెట్టి పేట: లక్షెట్టిపేట తాహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ నాయకులు చేపడుతున్న రిలే నిరహార దీక్షలు సోమవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా మండల యువసేన ఆధ్వర్యంలో యూత్ సభ్యులు రిలే నిరహార దీక్షలలో కూర్చున్నారు. ఈ శిబిరాన్ని మంచిర్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి, జాతీయ ఉపాధ్యక్షుడు బండపల్లి రాజయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణకు సంబందించిన బిల్లుని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చొప్పదండి రమేశ్, యువసేన అధ్యక్షుడు తోటపల్లి మహేందర్, అధికార ప్రతినిధి వేల్పుల కిషన్, కోశాధికారి ఆవునూరి సుగందర్, జిల్లా నాయకులు చుంచు రమేశ్ పాల్గొన్నారు.


లక్షెట్టిపేటలో దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

మంచిర్యాల టౌన్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 9వ రోజుకు చేరుకున్నాయి. కాగా ఈ దీక్షలను నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేశ్ ప్రారంభించారు. దీక్షల్లో రాసూరి చందు, మాదిగ యువసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బిరుదుల ప్రదీప్, ఎమ్మార్పీఎస్ నాయకులు సల్లం సుధీర్, అన్వేష్, సంపత్, నరేందర్, రాంచందర్, ఓల్లాల ప్రవీణ్, ఆనంద్, చంద్రశేఖర్, రాజ్జు, సాంబయ్య పాల్గొన్నారు.

‘అమర వీరుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి’

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల : జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు ప్రజా ఉద్యమాల్లో అసువులు బాసిన అమర వీరుల వారోత్సవాలను ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు పల్లెల్లో, కార్మిక వాడల్లో ఘనంగా సభలు, సమావేశాలు నిర్వహించి అమరులకు నివాళులు అర్పించాలని సీపీఐ మావోయిస్టు సింగరేణి కోల్ బెల్ట్ కమిటి కార్యదర్శి ప్రభాత్ పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి ప్రెస్‌క్లబ్‌కు పంపిన ఒక ప్రకటన పంపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సమ్మె విచ్చిన్నానికి టీబీజీకేఎస్ అనేక కుట్రలు చేసిందని, ఆగ్రహం వ్యక్తం చేశారు.

పల్లెల ప్రగతే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

కోటపల్లి: పల్లెల ప్రగతే ప్రభుత్వ లక్ష్యమని ఇందుకోసం ప్రభుత్వం గ్రామీణ, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం కోటపల్లి మండలంలోని నక్కలపల్లి, కొండంపేట, మల్లంపేట, షెట్‌పల్లి గ్రామాల్లో నిర్వరహించిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పచ్చనిచెట్టే ప్రగతికి మెట్లు అని, అడవులు ఉన్న చోటనే వర్షాలు పడుతున్నాయని, ఇది ప్రజలంతా గమనించాలన్నారు. మొక్కలను నాటగానే పని అయిపోదని, దాని సంరక్షణ బాధ్యతలు చేపట్టాలని గ్రామాల ప్రజలను ఆయన కోరారు. యాదవులకు గొర్రెల పంపిణీ, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, ఆసరా, తదితర పథకాల వల్ల పేదలకు మేలు జరుగుతుందని, అలాగే పల్లెల ప్రగతికై ప్రతీ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోడెం జయలక్ష్మి, గ్రామాల సర్పంచులు మేడ ప్రేమలత, సల్పాల మదునక్క, పుప్పిరెడ్డి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బైస ప్రభాకర్, నియోజకవర్గ కోఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్‌రెడ్డి, ఎంపీడీఓ ఎంఏ అలీం, సీఐ వెంకటరమణ, నాయకులు గట్టాగౌడ్, మధన్‌మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్

మందమర్రి: మొక్కలే మనిషి మనుగడకు జీవనాదారమని ప్రతి ఒక్కరూ విధిగా వారి వారి గృహాలలో 20కి పైగా మొక్కలు నాటాలని హరిత తెలంగాణకు కృషి చేయాలని మందమర్రి మున్సిపాలిటీ ఇన్‌చార్జి కమీషనర్ గంగాధర్ పేర్కొన్నారు. సోమవారం మేము సైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు మొక్కలు నాటుకోడానికి వీలుగా కార్యాలయంలో అన్ని రకాల మొక్కలను అందుబాటులో ఉంచామని, మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరిలో అవగాహన పెరిగిందని తెలిపారు. మూడో విడత హరితహారంలో భాగంగా మున్సిపాలిటీలో అన్నివార్డుల్లో ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటామన్నారు. మేము సైతం స్వచ్ఛంద సంస్థ సభ్యులు మొక్కలు నాటేందుకు ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు ఈ ర్యాలీ నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అదే విధంగా కొన్ని ప్రదేశాలను ఎంపిక చేసుకొని మొక్కలు నాటడానికి పూనుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేము సైతం స్వచ్ఛంద సంస్థల అభ్యర్థులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతోపాటు సభ్యులు శ్రీనివాస్, పత్తిపాక శ్రీనివాస్, వెంకటేష్, తుమ్మ శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర రాజు, శ్రీధర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

భీమారం: భీమారం మండల ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్‌ల రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2017-18 యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మొత్తం 22 యూనిట్లు ఈ బ్రాంచ్‌కు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. అర్హులైన షెడ్యూల్ కులాల అభ్యర్థులు ఆగస్టు 17 తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రెవెన్యూ శాఖ నుంచి పొందిన కుల, నివాస, ఆదాయ ధ్రువపత్రాలతో మీసేవా కేంద్రంలో అప్లై చేసి దాని కాపీని మండల కేంద్రంలో ఇవ్వాలని ఆయన తెలిపారు.

'మోడల్ స్కూల్‌లో సీట్లను పెంచాలి'


కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న డీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు

మందమర్రి రూరల్: మందమర్రి మండలంలోని మోడల్ స్కూల్‌లో 6 నుంచి10వ తరగతి వరకు ఉన్న సీట్లను పెంచాలని డీఎన్‌ఎస్‌ఎఫ్ పట్టణ అధ్యక్షుడు రాజ్‌కుమార్ సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. తెలంగాణలో జరుగుతున్న డ్రగ్స్ మాఫియాను అరికట్టాలని, మందమర్రి మోడల్ స్కూల్‌లో వసతి గృహంలో సీట్లను పెంచాలని, భోజనం మెనూ ప్రకారం వడ్డించాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రేవంత్ సైన్యం జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజామోద్దీన్, డీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు రవీందర్, సాగర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కమిటీ ఎన్నిక

మందమర్రి రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఏబీవీపీ నూతన కమిటీని జిల్లా హాస్టల్ కన్వీర్ దుర్గం వెంకటేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కళాశాల అధ్యక్షుడిగా సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా రాకేష్, సాధన, కార్యదర్శిగా రవితేజ, సహాయ కార్యదర్శిగా తిరుపతి, శిరీషలను ఎన్నుకున్నారు. నాయకులు మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం జిల్లా హాస్టల్ దుర్గం వెంకటేష్ మాట్లాడుతూ 4 వేల కోట్ల ఫీజు రియింబర్స్‌మెంటును ఇప్పించాలని ఈ విషయమై స్థానిక సమస్యలను పరిష్కరించాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రమేష్, అజయ్, మొగిళి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'క్యాతన్‌పల్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తి చేయాలి'

రామకృష్ణాపూర్: మందమర్రి మండలం రామకృష్ణాపూర్ క్యాతన్‌పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని సత్వరమే ప్రారంభించాలని పట్టణ నాయకులు జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల విభాగంలో మందమర్రి జడ్పీటీసీ కంభగోని సుదర్శన్‌గౌడ్, మందమర్రి ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య, క్యాతన్‌పల్లి సర్పంచ్ జాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌తో సమస్యలను వివరించారు.

ఐదేళ్లుగా ప్రజలందరూ ఎంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు రైల్వేకి సంబంధించి బ్రిడ్జి పూర్తయినప్పటికీ మిగిలిన పనులను మొదలు పెట్టకపోవడంతో అటు ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వివరించారు.ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం సత్వరమే చెల్లించడంతో పాటు పనులను ప్రారంభించాలని కోరారు. దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఇప్పటికే ఫ్లైఓవర్‌కు సంబంధించి భూ నిర్వాసితులు కోర్టులో దాఖలు వేయగా అది పిటీషన్ కొట్టేసింది.

ఇంటర్వ్యూ



శాంతి భద్రతల అదుపునకు కృషి

సతీష్, ఎస్సై

ప్ర: మందమర్రిలో శాంతి భద్రతలు క్షీణించాయనే ఆరోపణలపై మీ సమాదానం?

జ: మందమర్రిలో శాంతి భద్రతలు అధుపులో ఉన్నాయి. రౌడీషీటర్లు, అల్లరి మోకలపై ప్రత్యేక నిఘా పెట్టాం. అర్ధరాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాం. కళాశాలలు, పాఠశాలల వద్ద ప్రత్యేక నిఘా కూడా పెట్టాం.

ప్ర: బెల్ట్ షాపులను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

జ: అక్రమంగా నిర్వహించే బెల్ట్ షాపులను అరికడుతున్నాం. నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. మధ్యం సేవించి కాలనీలలో న్యూసెన్స్ చేసే వారిపై కూడా తగు చర్యలు తీసుకుంటాం. బెల్ట్ షాపుల నిర్వహకుల వివరాలు చెప్పే వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం.

ప్ర: మందమర్రిలో ట్రాఫిక్ సిగ్నల్స్ మరమ్మతులు ఎప్పుడు చేపడతారు ?

జ: సాంకేతిక లోపాన్ని సవరించేందుకు సంబంధిత సిబ్బందిని పిలిపించాం. మరో రెండు రోజుల్లో పని చేసే విధంగా చర్యలు చేపడతాం. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం.

-మందమర్రి

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో జీఎంకు వినతి

మందమర్రి రూరల్: సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జీఎం రాఘవులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు ఇన్‌సెంటీవ్ ఇవ్వాలని, లాభాల వాటాను ప్రకటించి లాభాలలో 30 శాతం కార్మికులకు ఇవ్వాలని, వారసత్వ ఉద్యోగాలను పురుద్ధరించాలని, కార్మికులకు నాణమైన బూట్లను అందజేయాలని, 190 మాస్టర్లు నిండిన కార్మికులను పర్మినెంట్ చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యకమ్రంలో రాజమౌళి, పానుగంటి వెంకటస్వామి, భూమయ్య, బిక్షపతి, మల్లారెడ్డి, సత్యనారాయణ, అజయ్, తదితరులు పాల్గొన్నారు.


జీఎంకు వినతి పత్రం ఇస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

ఢిల్లీలోని ధర్నాలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భీమారం: ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జంతర్‌మంతర్ వద్ద ధర్నాను ప్రారంభించింది. ఈ ధర్నాలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ నెల 27 నుంచి 30వరకు జరిగిన ధర్నాలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాస్కర్ మాదిగ, సునీల్ మాదిగ, మధురాజ్, భీమారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జలంపెల్లి తిరుపతి ఈ ధర్నాలో పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించేంత వరకు దీక్షలు విరమించం'

కోటపల్లి: తమ డిమాండ్‌లను పరిష్కరించేంత వరకు దీక్షలు విరమించేది లేదని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి వేముల రమేష్, మండల అధ్యక్షుడు ఎల్కటూరి రవీందర్‌లు అన్నారు.


దీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు కోటపల్లిలో చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి మాదిగలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కాగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమాచారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాత్రాల మల్లయ్యలు వీరి దీక్షలకు సంఘీబావం ప్రకటించారు.

హలో...హలో..

చెన్నూర్ మండల అధికారుల ఫోన్ నంబర్లు..

● తహసీల్దార్	9491053547
● ఎంపీడీఓ	9908734963
● పోలీస్ సీఐ	9440795052
● ఎక్సైజ్ సీఐ	9440902722
● ఎంఈఓ	7382621492
● క్లస్టర్ వైద్యాధికారి	9951019641
● ఏడి(సెరికల్చర్)	9491114394
● ఏడి(అగ్రికల్చర్)	8886614534
● ఐసీడిస్ సీడీపీఓ	9491051699
● ఐకెపి ఎపిఎం	9177202573
● ఈజీఎస్ ఎపిఓ	8096604088
● వ్యవసాయశాఖ అధికారి	8886612881
● పశువైద్యాధికారి (కత్తరశాల);	8790997648

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి.

విలేకరుల ఫోన్ నంబర్లు

బెల్లంపల్లి	9985402901	కాసిపేట	9550355123
బెల్లంపల్లి టౌన్	9949253601	కన్నెపల్లి	9951914139
బెల్లంపల్లి రూరల్	8106018543	నెన్నెల	9908152456
తాండూర్	8125895922	వేమనపల్లి	9603485580
భీమిని	9441139527		

'కాంగ్రెస్ నాయకుల అరెస్ట్ అప్రజాస్వామికం'



దేవాపూర్‌లో అరెస్టయిన కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి టౌన్: సిరిసిల్ల సభకు సోమవారం తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న 7గురు కాంగ్రెస్ నాయకులను సోమవారం తెల్లవారు జామున బెల్లంపల్లి 1వ, 2వ టౌన్ పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు ముందస్తుగానే అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అఫ్జల్, ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు మల్లయ్య, నాయకులు రొడ్డ తులసి దాస్, రవిలు ఉన్నారు. వీరిని బెల్లంపల్లి 1వ టౌన్‌కు తరలించారు. అంతే కాకుండా కాంగ్రెస్ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎనగందుల వెంకటేష్‌లను 2వ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నాయకులను బెల్లంపల్లి 1వ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, రెండవ టౌన్ ఎస్‌హెచ్‌ఓ కే సురేష్‌లు సొంత పూచి కత్తుపై విడుదల చేశారు.

అరెస్టులు అన్యాయం...

సిరిసిల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణాలను అడ్డుకున్న దళితులను పోలీసులు పాశవికంగా దాడి చేయడం అమానుశమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చిలుముల శంకర్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చొప్పదంది దుర్గాభవాణి, కాంగ్రెస్ ఓబీసీసెల్ జిల్లా అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ శాంతియుతంగా సిరిసిల్లా సభకు వెళ్తున్న తమను సోమవారం తెల్లవారు జామున పోలీసులు భయబ్రాంతులకు గురి చేసి తమను అన్యాయంగా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్టులో ప్రజా పోరాటం ఆగదని సిరిసిల్ల జిల్లాలో దళితులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర ఆదర్శవర్ధన్ రాజు, పట్టణ అధ్యక్షుడు దినేష్, నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అఫ్జల్, జమ్మికుంట విజయ్, శ్రీనివాస్, గాలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో...

కాసిపేట: సిరిసిల్ల భహిరంగ సభకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను దేవాపూర్ పోలీసులు ముందస్తుగానే అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ మాట్లాడుతూ ప్రజా స్వామ్యంలో భావ స్వాతంత్ర్యాన్ని తెలంగాణ ప్రభుత్వం హరించివేస్తుందన్నారు. ప్రజా స్వామ్య దేశంలో అక్రమ అరెస్టలు చేయడం చట్టవిరుద్ధం అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో పోలీసుల రాజ్యం కొనసాగుతుందన్నారు. అక్రమఅరెస్టులతో ప్రజల మనోభావాలు దెబ్బతిని ప్రభుత్వాన్ని కూల్చి వేసేందుకు వారికి వారే పునాదాలు తవ్వకుంటున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టేందుకు చేపట్టిన సిరిసిల్ల సభ ను అడ్డుకోవడం హేయమైన చర్యగా అవివర్ణించారు. దీనికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో కాంగ్రెస్ యువజన మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, ఉపాధ్యక్షులు శంకర్, రమేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

'మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత'



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

తాండూర్: మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సిఐ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూర్ మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో తంగళ్లపల్లి గ్రామంలో ఆయన అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు సంతోష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొదటగా గ్రీన్ ఫోర్స్, టీజేఎస్ఎఫ్, పోలీస్, ఆస్పత్రి సిబ్బందితో కలిసి ప్రాథమిక కేంద్రంలో 1000 మొక్కలు నాటారు. తంగళ్లపల్లి గ్రామంలో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ముఖ్యంగా యువత మొక్కలు నాటి వాటిని రక్షించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈఓ ప్రభాకర్, తహసీల్దార్ రామచంద్రయ్య, ఎంపిడిఓ లక్ష్మినారాయణ, వైధ్యుడు సంజీవ్, అటవీశాఖ అధికారులు గీతారాణి, లతీఫ్, టిజెఎస్ఎఫ్ జిల్లా కోకన్వీనర్ ఇడిదినేని గణేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ సేవలు ప్రారంభం



భీమినిలో అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

భీమిని: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అధికారులు అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. పవర్ ఫౌడేషన్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ సేవలను నిర్వహించనున్నారు. భీమిని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అంబులెన్స్ లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులు నానా ఇబ్బందులను ఎదుర్కొనేవారు. మండల కేంద్రానికి అంబులేన్స్ సౌకర్యం కల్పించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అంబులెన్స్ సేవల కొరకు 9542000664 నంబర్‌కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, ఎంపీడీఓ శంకర్, ఎస్సై కట్యూరి శేఖర్ రెడ్డి, వైద్యులు అనీష్ తదితరులు ఉన్నారు.

గిరిజన గూడాల్లో విద్యావలంటీర్ల మంజూరు

కాసిపేట: మండలంలోని కొలాంగూడ, తిరుమలాపూర్, లక్ష్మింపూర్‌లకు విద్యావలంటీర్లను మంజూరు చేశారు. గత సంవత్సరం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో పాఠశాలలను నిర్వహించారు. కాని ఈ ఏడాది స్థానిక గిరిజనులు పాఠశాలల నిర్వహణ కోసం కలెక్టర్‌కు దరఖాస్తుల చేసుకున్నారు. దీనిని పరిశీలించిన జిల్లా ఉన్నతాధికారులు ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలలను మంజూరు చేసింది.

ఈ సందర్భంగా ఎంఈఓ దామోదర్,జాగృతి జిల్లా అధ్యక్షుడు ప్రేంరావులు పలకలు, పుస్తకాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో జాగృతి నాయకులు, స్థానిక గిరిజన సంఘాల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దీక్షలకు పలు సంఘాల మద్దతు

బెల్లంపల్లి టౌన్: ఎస్సీల వర్గీకరణ కోరుతూ 6 రోజులుగా ఎమ్మార్పీఎస్ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు పలు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యదర్శి గెల్లి రాజలింగు, టీడీపీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ షరత్ బాబు, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి అంకం రవిలు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు పార్లమెంటులో ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ చేస్తున్న పోరాటం న్యాయమైనదని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు.

6వ రోజుకు చేరిన దీక్షలు...

ఎస్సీలను వర్గీకరించాలని కోరుతూ బెల్లంపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చుంచు శంకర్‌వర్మ మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా ఎస్సీల వర్గీకరణం కోసం ఉద్యమాలు చేస్తున్న పాలకులు స్పందించకపోవడం గర్హనీయమన్నారు. సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీల వర్గీకరణకు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ దీక్షల్లో ఎమ్మార్పీఎస్ 15వ వార్డు నాయకులు వేమునూరి రాములు, కోరల్ల రాజం, దుర్గయ్య, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాండూర్‌లో...

తాండూర్: ఎస్సీ వర్గీకరణ చేపట్టి బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో పెట్టాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దపల్లి సత్యనారాయణ, టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ ఇన్‌చార్జి శరత్‌బాబులు డిమాండ్ చేశారు. సోమవారం పదో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలకు విహెచ్‌పీ, టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాకముందు వర్గీకరణ చేపడతామని ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ వర్గీకరణ బిల్లుకు సహకరించకపోతే తరువాత జరిగే పరిణామాలకు వారిద్దరే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎ మ్మార్పీఎస్, టీడీపీ, వీహెచ్‌పీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారానికే ఫిర్యాదుల విభాగం'



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్డీఓ వీరన్న

బెల్లంపల్లి టౌన్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతి సోమవారం తహసీల్దార్ ఆర్డీఓ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు ఆర్డీఓ వీరన్న తెలిపారు. ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పది మంది ప్రజలు భూ సమస్యలు ఆన్‌లైన్ పట్టాదారుపాస్ పుస్తకం, వంటి సమస్యలపై దరఖాస్తులు అందజేశారని తెలిపారు. ఈ దరఖాస్తులను పరిశీలించి తహసీల్దార్‌కు పంపనున్నట్లు తెలిపారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో పది దరఖాస్తులు వచ్చాయని కే సురేష్ తెలిపారు. భట్వాన్‌పల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పని చేయడం లేదని రైతులు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రేంజ్ అధికారి వినయ్‌కుమార్, ఆర్డీఓ కార్యాలయ పరిపాలన అధికారి కిషన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా ప్రజా ఫిర్యాదుల విభాగానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉండగా కేవలం తహసీల్దార్, అటవీ శాఖ అధికారులు మాత్రమే హాజరయ్యారు.

భీమిని ఏపీఓగా స్వాతి

భీమిని: భీమిని మండల జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఏపీఓగా వడ్లూరి స్వాతి సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏపీఓ వేమనపల్లి మండలానికి బదిలీపై వెళ్లడంతో జైపూర్ మండలంలో విధులను నిర్వహించిన స్వాతికి పూర్తిబాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కూలీకి అందుబాటులో ఉంటూ ఉపాధిహామీ పథకంలో జిల్లాలో అగ్రస్థానంలో ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.

గ్యాస్ వినియోగంపై అవగాహన

కాసిపేట: గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలు నివారించవచ్చని కాసిపేట జ్యోతి గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు సిద్దం తిరుపతి అన్నారు. సోమవారం మండలంలోని వరిపేటలో హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ వినియోగదారులు వంట అయిన తరువాత గ్యాస్‌ను బందు చేయూలని పాలిస్టర్ దుస్తులు వాడకుండా కాటన్ దుస్తులను వాడుకోవాలని, ప్రతి ఒక్కరు సురక్ష పైప్‌ను వాడాలని తెలిపారు. వంటింట్లో క్యాస్ లీకేజీ అయినప్పుడు ఎలక్ట్రికల్ వస్తువులను వినియోగించరాదని ప్రతి ఒక్కరూ గ్యాస్ వాడకంపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను పూర్తిగా నివారించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, గ్యాస్ వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న జ్యోతిగ్యాస్ ఏజెన్సీ బృందం సభ్యులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కలెక్టర్ కార్యాలయంలో వినతుల వెల్లువ

● ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి ● కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం : మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వినతులు వెల్లువెత్తాయి. సుమారు 200లకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన ప్రజలు సదరం సర్టిఫికెట్ అందించాలని, ఓసీ నిర్వాసితులకు న్యాయం చేకూర్చాలని, భూ వివాద సమస్యలు పరిష్కరించాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలని ఫిర్యాదులు సమర్పించారు.




కలెక్టర్‌కు వినతులను సమర్పిస్తున్న ప్రజలు, ఓపన్‌కాస్ట్ గుత్తెదారుపల్లి భూ నిర్వాసితులు

● దరఖాస్తులకు గడువు పొడిగించాలి..

- ఐక్య విద్యార్థి సంఘం నాయకులు

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు తేదీని పొడిగించాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘం నాయకులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి అరిగెల తిరుమల్‌రావు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో టీవీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వేముల కిరణ్, జుమ్మిడి గోపాల్, రాంటెంకి సుధాకర్, తదితరులు ఉన్నారు.

● వైద్యులను నియమించాలి..

- కొలిపాక శ్రీనివాస్, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి

బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్య నిపుణులను నియమించాలని మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధి కొలిపాక శ్రీనివాస్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో 8 మండలాలకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలందిస్తుందని, ఆసుపత్రిలో వైద్య నిపుణులు లేకపోవడం వల్ల రోగాల బారిన పడిన రోగులకు వైద్యం అండటం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని కోరారు.

● మరుగుదొడ్ల బిల్లులు అందించాలి..

- గొల్లపల్లి గ్రామస్థులు

హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామంలోని గొల్లపల్లికి చెందిన వారు తమ వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు అందించాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. మరుగుదొడ్లు నిర్మించుకొని సంవత్సరం పూర్తయినప్పటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు అధికారులు అందించడం లేదని వాపోయారు. వినతి పత్రం అందజేసిన వారిలో రామాగౌడ్, గెల్లు పోచన్న, తదితరులు ఉన్నారు.

● ఓసీ నిర్వాసితులను ఆదుకోవాలి..

- గుత్తేదారుపల్లి గ్రామస్థులు

నస్పూర్ మండలం గుత్తెదారుపల్లి గ్రామంలో ఇళ్లు నిర్మించుకొని కొన్నేళ్లుగా జీవిస్తున్న వారికి ఓపన్‌కాస్ట్ కింద ఇళ్లను, భూములను కోల్పోయామని, మరికొందరు ఇళ్లు లేక అక్కడే జీవిస్తున్నామన్నారు.

చెట్ల పొదలకు పాములు అధికంగా వస్తున్నాయని, తమకు ఇళ్లు నిర్మించేందుకు భూమిని ఇప్పించి నష్ట పరిహారం అందించాలని, కూలీ డబ్బులు ఇప్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో కట్ట భూలక్ష్మి, నర్సింహస్వామి, చెవుల లక్ష్మి, తదితరులు ఉన్నారు.

● అక్రమ ప్లాట్‌లను రద్దు చేయాలి..

- పడ్తనపల్లి గ్రామస్థులు

హాజీపూర్ మండలం పడ్తనపల్లి ఎల్లంపల్లి ముంపు గ్రామస్థులకు ఇచ్చిన ఆర్ అండ్ ఆర్ కాలనీలోని ప్లాట్‌లలో తమ ఊరికి చెందని వ్యక్తులకు ప్రజా ప్రతినిధి తమ్ముడు ఇష్టారాజ్యంగా ప్లాట్లు చేస్తూ అమ్ముకుంటున్నాడని, వాటిని సంబంధిత అధికారులు రద్దు చేసి వ్యక్తులపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు శెట్టి శ్రీనివాస్, చెరుకు రాజయ్య, గొల్ల శ్రీనివాస్‌లు వినతి పత్రం అందజేశారు.

● న్యాయం చేయాలని మహిళ వినతి..

లక్షెట్టిపేటకు చెందిన ఆసాది వేణి సువేణి తన భర్త నుంచి పోషక ఖర్చుల నిమిత్తం నెలకు రూ. 4500 ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ గత 18 నెలలుగా ఇవ్వడం లేదని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

● సబ్ స్టేషన్ ప్రారంభించాలి..

జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయినప్పటికి దాని ప్రారంభం నోచుకోక గ్రామస్తులకు తీవ్రంగ విద్యుత్ అంతరాయం కలగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సబ్ స్టేషన్‌ను ప్రారంభించి తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామస్దులు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో తిరుపతి, రాకేష్, తదితరులు ఉన్నారు

కవ్వాల టైగర్‌జోన్‌లో శిక్షణ ఐపీఎస్‌ల పర్యటన

జన్నారం : కవ్వాల టైగర్‌జోన్‌లో ట్రెయినీ ఐఏఎస్‌లు సోమవారం తెల్లవారుజామున అల్లినగర్, దొంగపెల్లి, మల్యాల అటవీ ప్రాంతంలో పర్యటించారు. ఇక్కడ ఉన్న అడవిలో ఉండే వన్యప్రాణుల గురించి ఎఫ్ఆర్‌ఓ రాజారావును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంలో నివసించే గిరిజనులు వారి జీవన స్థితిగతులను గూర్చి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలు, వారి పద్ధతులపై ఆరా తీశారు. అనంతరం మండల కేంద్రంలోని జింకల శరణాలయం, అధ్యయన కేంద్రాలను సందర్శించారు. హరిత రీసార్ట్‌లో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి యాదాద్రి, లక్నవరం, ఆదిలాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ముఖ్య ప్రదేశాలను రాష్ట్ర దర్శన్‌లో భాగంగా సందర్శిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ రాష్ట్ర ధర్శన్ వల్ల రాష్ట్రంలో ఉండే ముఖ్య వనరులు, గిరిజనుల పరిస్థితులు, అటవీ ప్రాంతాలు, సందర్శన ప్రదేశాలు, పర్యాటక ప్రదేశాలు, అడవులు, సాంప్రదాయాలు, సంస్కృతులపై అవగాహన పెరుగుతుందన్నారు. అనంతరం కడెం ప్రాజెక్టును తిలకించేందుకు వెళ్లారు. సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌లలో సతీష్, గోపి, దిపేష్, హనుమంత్, ఉదయ్, ప్రియంక, క్రాంతిలు ఉన్నారు. వారి వెంట స్థానిక తహసీల్దార్ మనోహర్‌రావు, ఎకో టూరిజం జిల్లా అధికారి రవికుమార్, ఆర్ఐ సంతోష్ తదితరులు ఉన్నారు.



మొక్కలు నాటుతున్న శిక్షణ ఐఏఎస్‌లు

'విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

మంచిర్యాల రూరల్ : రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో తెరాస ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్‌టీఎస్ఎఫ్) రాష్ట్ర అధికార ప్రతినిధి రాంప్రసాద్ అన్నారు. సోమవారం హాజీపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఎస్ఎఫ్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీఓ నంబర్ 99 పేరుతో ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం అన్యాయమన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ సంస్థలు ఇచ్చే డబ్బులకు ఆశపడి పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యా సంస్థలను మూసివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. జిల్లాలో ఫీజుల దోపిడి విచ్చలవిడిగీ జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి చంద్రశేఖర్, కార్యధర్శి భూపతి, జిల్లా నాయకులు జియాఓద్దీన్, రాకేష్, మహేష్, సాయికిరణ్, తిరుపతి, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

'చెట్లతోనే పర్యావరణ సమతౌల్యం'

మంచిర్యాల టౌన్: చెట్లతోనే పర్యావరణ సమతౌల్యం సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్ అన్నారు. జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలు నాటి, నీరు పోశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు హరితహారం కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు పౌరులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో క్రీడలు, యువజనశాఖ జిల్లా అధికారి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి పీఎవీ నర్సింహాచారి, పీడీలు మీనారెడ్డి, గోపాల్, జీవరత్నం, శ్రీనివాస్, గ్రీన్‌కోర్ మాస్టర్ ట్రైనర్ గుండేటి యోగేశ్వర్, అటవీశాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న కలెక్టర్, అధికారులు

ఆంధ్రజ్యోతి
కోల్‌బెల్ట్
8
మంగళవారం 1 ఆగస్టు 2017

‘టీబీజీకేఎస్‌ను కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటు’

బెల్లంపల్లి టౌన్ : కార్మికుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్న టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్‌ను, తమ సంఘాన్ని జాతీయ కార్మిక సంఘాలు విమర్శించడం సిగ్గుచేటని టీబీజీకేఎస్ మందమర్రి ఏరియా ఉ పాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ తెలిపారు. సోమవారం సాయంత్రం బెల్లంపల్లి టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడారు. సమావేశంలో టీబీజీకేఎస్ ఏరియ కార్యదర్శి నర్సయ్య, సత్యనారాయణ, ఫిట్ సెక్రటరి దాసరి శ్రీనివాస్, నా యకులు గెల్లి రాజలింగు, దుర్గం శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

‘ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి’

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న ఎస్‌డీఎల్ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి ఆపరేటర్ల ఖాళీలను భర్తీ చేయాలని ఏఐటీయూసీ కార్యదర్శి ల్యాగల శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 గనిని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. డివిజన్‌లో సుమారు 80ఎస్‌డీఎల్ యంత్రాల ద్వారా ఉత్పత్తి జరుగుతోందన్నారు. ప్రస్తుతం ఎస్‌డీఎల్ యంత్రాలకు కావల్సిన సామగ్రి లేనందున యంత్రాలు సరిగా నడువక ఆపరేటర్లు అవస్థలు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి మల్లేష్, ఏరియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెసరి రాజయ్య, బియ్యాని శ్రీనివాస్, రాజేందర్, ఇబ్రాయిల్, రాజయ్య, కోటి, శ్రీనివాస్, మల్లయ్య పాల్గొన్నారు.

పోరాట ఫలితంగానే బ్యాక్‌లాగ్ పోస్టులకు నోటిఫికేషన్

● ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్

శ్రీరాంపూర్: సింగరేణిలో భూగర్భ గనులు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుల ప్రభావిత ప్రాంతాలకు చెందిన గిరిజన యువతకు ఉద్యోగాలు కల్పించాలని బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని చేసిన పోరాట ఫలితంగానే ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్ జారీ చేశారని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పంతులనాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ 2013లో గిరిజన ఉద్యోగులకు 665మంది బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ఆందోళన నిర్వహించి అప్పటి ముఖ్యమంత్రికి విన్నవించామన్నారు. దీనిపై 2013లో అసెంబ్లీ కమిటీ వేశారని పేర్కొన్నారు. ఆ కమిటీ నివేదిక మేరకు 665పోస్టుల భర్తీకై సింగరేణి యాజమాన్యం నోటిఫికేషన్ జారీ చేసిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో గిరిజన ఉద్యోగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాములునాయక్, నోటిఫికేషన్ జారీకి ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకు న్యాయం కల్పించాలని నోటిఫికేషన్ విడుదల చేసిన సీఎండీ శ్రీధర్, డైరెక్టర్ పవిత్రన్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 10వ తరగతి పాసైన గిరిజన యువకులు సింగరేణి విస్తరించిన ఆరు జిల్లాల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్‌రావు, చీఫ్‌లైజన్ ఆఫీసర్ బాలరాజులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ గ్రామపంచాయతీలకు రూ.2.72కోట్ల మంజూరు

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి

శ్రీరాంపూర్: మంచిర్యాల జిల్లాలోని కోల్‌బెల్ట్ గ్రామ పంచాయతీలకు ఈ గడిచిన రెండేళ్ళలో కేంద్ర ప్రభుత్వం 2.72కోట్ల నిధులు మంజూరు చేసిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోల్‌బెల్ట్‌లోని సింగాపూర్, తాళ్ళపల్లి, తీగల్‌పహాడ్, నస్పూర్ పంచాయతీ కేంద్రం మంజూరు చేసిందన్నారు.

సింగరేణిలో పని చేస్తున్న 20వేల మంది కాంట్రాక్టు కార్మికులకు హెచ్‌పీసీ వేతనాలు, బోనస్, చట్టబద్దమైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ తమ పార్టీ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి విన్నవించిందన్నారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందించి సింగరేణి సీఎండీ శ్రీధర్‌తో నేరుగా ఫోన్ ద్వారా మాట్లాడారని పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని, సంక్షేమ పథకాల అమలుకై నివేదిక ఇవ్వాలని ఆదేశించారన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కర్నె శ్రీధర్, జిల్లా కార్యదర్శి రంగారావు, ఆకుల అశోక్‌వర్ధన్, పిట్టల రవి, అగల్‌దూటి రాజు, బుద్దె రాజన్న, రమేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి, గోళ్ళ మహేందర్, శ్రీనివాస్, తూముల నరేష్‌లు పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన అధికారికి సన్మానం

గోదావరిఖని: సింగరేణిలో క్వాలిటీ జీఎంగా పని చేస్తూ పదవీ విరమణ పొందిన కొమ్ము బైరయ్యను సోమవారం అధికారులు ఘనంగా సన్మానించారు. స్థానిక జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం వీ విజయపాల్‌రెడ్డి బైరయ్యకు శాలువాకప్పి పూలమాలలు వేసి సత్కరించారు. అలాగే డిప్యూటీ సూపరింటెండెంట్ హరిశంకర్‌కు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా బైరయ్య, హరిశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సేఫ్టీ జీఎం రవి సుధాకర్‌రావు, ఎస్ఓటూ జీఎం త్యాగరాజు, ఇన్‌చార్జి డీజీఎం మంచాల శ్రీనివాస్, నాయకులు ప్రవీణ్‌కుమార్, అనీఫ్ పాల్గొన్నారు. అలాగే సివిల్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సూపర్ వైజర్‌గా పని చేస్తూ పదవీవిరమణ పొందిన చంద్రమౌళిని అధికారులు శాలువాకప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో సివిల్ ఈఈ వసంత్‌కుమార్, నాయకులు బంగార్‌రెడ్డి, నర్సింహాస్వామి, అబూబాకర్, రాజమౌళి, వెంకటేశ్వర్లు, రాయమల్లు, వెంకటేష్‌బాబు పాల్గొన్నారు.

సింగరేణిలో యువ రక్తం

● పర్సనల్ ఆఫీసర్లుగా 33 మంది యువకులకు ప్రమోషన్లు

శ్రీరాంపూర్: సింగరేణి సంక్షేమ విభాగంలో యువ రక్తం తొణికిసలాడుతోంది. మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్‌గా ఏడాది క్రితం ఉద్యోగాల్లో చేరిన 33 మంది యువకులకు పర్సనల్ ఆఫీసర్లుగా ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లో 8మంది యువ సంక్షేమాధికారులు బాధ్యతలు స్వీకరించారు. ఉద్యోగ నియామక నోటిఫికేషన్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీ పర్సనల్ అధికారులు నియామకం అయిన తర్వాత వారికి రావాల్సిన ప్రమోషన్ పాలసీని కూడా అప్పుడే ప్రకటించింది. ఈ-1గ్రేడ్‌లో వారిని నియమించింది. సంస్థలో 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న పీజీ విద్యార్హత కలిగిన అంతర్గత కార్మికులు సంక్షేమాధికారులుగా ప్రమోషన్ సాధించినప్పటికీ వారికి ఈ-2, ఈ-3 గ్రేడ్‌లో పదోన్నతులు రాక బాధపడుతున్నారు. శుక్రవారం యువ పర్సనల్ ట్రైనీ అధికారులకు మాత్రం డైరెక్టర్‌గా ఈ-1గ్రేడ్ నుంచి ఈ-3గ్రేడ్‌కు సీనియర్ పర్సనల్ అధికారులు ప్రమోషన్లు కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్‌లోని ఆర్కే-5 సంక్షేమాధికారి రాజేష్, ఆర్కే-6గనిలో శ్యాంప్రసాద్, ఆర్కే-8గనిలో దేవెందర్‌రెడ్డి, ఆర్కే-7గనిలో శివకుమార్, ఎస్సార్పీ-3గనిలో రాజు, ఆర్కేన్యూటెక్ గనిలో రాజు, ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులో రాజేశ్వర్‌లు శుక్రవారం సీనియర్ పర్సనల్ అధికారులుగా ప్రమోషన్లు పొందారు. ఈ విషయమై యువ అధికారులను ఆంధ్రజ్యోతి కలిసి వారి మనోభావాలను పంచుకుంది.

● సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది..

- ఆర్కే-5గని సంక్షేమాధికారి రాజేష్



సింగరేణిలో మా తాత, మా నాన్న పని చేశారు. అదే కుటుంబం నుంచి నేను సింగరేణిలో చేరా. నేను సింగరేణిలో అధికారిగా చేరి కార్మికులకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నా. సింగరేణి మాకు జీవితాన్ని ఇచ్చింది.

● అమ్మ కష్టపడి చదివించింది..

- ఎస్సార్పీ-3గని సంక్షేమాధికారి రాజు



నా తండ్రి చిన్నతనంలోనే చనిపోవడంతో మా అమ్మ కష్టపడి చదివించింది. తర్వాత చిన్న ఉద్యోగాలు చేస్తూ ఎంబీఏ పూర్తి చేశా. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో బ్యాంకులో జాబ్ వచ్చినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే ఉద్దేశంతో రాజీనామా చేశా. అనంతరం సింగరేణిలో సంక్షేమాధికారిగా ఉద్యోగం సంపాదించా. నావిజయాలకు నా కుటుంబ సభ్యులే కారణం.

● రైతు కుటుంబం నుంచి వచ్చా..

- ఆర్కే-8 సంక్షేమాధికారి దేవెందర్‌రెడ్డి



నాది వరంగల్ జిల్లా చంద్రయ్యపల్లె గ్రామం. నేను రైతు కుటుంబం నుంచి వచ్చా. అమ్మనాన్నల ప్రోత్సహంతో చదివి కష్టపడి ట్రైనీ పర్సనల్ అధికారిగా ఎంపికయ్యా. సంవత్సరం తిరిగేలోగా సీనియర్ పర్సనల్ అధికారిగా పదోన్నతి లభించింది. సంక్షేమాధికారిగా కార్మికులకు సహాయం చేసే ఉద్యోగం రావడం సంతోషంగా ఉంది.

‘రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి’

శ్రీరాంపూర్: సీనియర్ కార్మికుల స్ఫూర్తితో మిగితా కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని ఆర్కే-6గని మేనేజర్ సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఆర్కే-6గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు, ట్రామర్లు బీనవేన రాములు, గంగిరెడ్డి, బుచ్చయ్య, సపోర్టుమెన్ సయ్యద్‌మీర్, జనరల్ మజ్దూర్ పర్శ రాములు, గుడ్డేటి మల్లయ్యలను పూలమాలలు, శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ కార్యదర్శి పానుగంటి సత్తయ్య, అధికారులు శ్రీనివాసరావు, రాందాస్, శ్యాంప్రసాద్, నాయకులు మేడారపు సత్తయ్య, ముక్కెర రమేష్, రాజయ్య, సుధాకర్, లక్ష్మినారాయణ, పోశెట్టి, మల్లేష్, శేషగిరి, కుమారస్వామి, బాపు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్కేన్యూటెక్ గనిలో పదవీ విరమణ పొందిన అంకూసయ్య, సమ్మయ్య, సత్యనారాయణ, రాములు, మల్లేష్‌లను గని మేనేజర్ వెంగళరావు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో అధికారులు బిక్షమయ్య, మధుసూదన్, లింగయ్య, మాధవ్, చారి, సత్యనారాయణ, టీబీజీకేఎస్ నాయకులు నర్సయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఎస్సార్పీ-1గనిలో పదవీ విరమణ పొందిన అన్వర్, రవీందర్‌రావు, రాజిరెడ్డి, లక్ష్మణ్‌లను డిప్యూటీ మేనేజర్ వెంకటరమణ ఇతర అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు రవికుమార్, మోహన్‌రెడ్డి, అరుణ్‌కుమార్, బాబు, రాజేందర్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి కొలిపాక సమ్మయ్య, సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్కే-6గనిలో పదవీ విరమణ పొందిన కార్మికున్ని సన్మానిస్తున్న గని మేనేజర్ తదితరులు

● సుదీర్ఘ సర్వీసులో..

శ్రీరాంపూర్: సింగరేణిలో సుదీర్ఘ సర్వీసులో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం అభినందనీయమని శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు అధికారి కవీంద్ర పేర్కొన్నారు. సోమవారం ఓసీపీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన జనరల్ మజ్దూర్ కార్మికులు చిలక వైకుంఠం, ఈపీ హెల్పర్ లక్షెట్టి రాజంలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో మేనేజర్ కేవీ.రామారావు, ఇంజనీర్ రవీందర్, టీబీజీకేఎస్ నాయకుడు మహిపాల్‌రెడ్డి, రక్షణాధికారి వెంకటేశ్‌వర్‌రెడ్డి, ఫిట్ కార్యదర్శి పెంట శ్రీనివాస్, అధికారులు సరోత్తం, రామరాజు, మందల వీరయ్య, వెంకటయ్య, వెంకటరెడ్డి, రాయమల్లు, ప్రసాద్, శ్యాంసుందర్, రాజారవిచరణ్, సారంగపాణి, రాజేశ్వర్‌రావు, రమణారావు పాల్గొన్నారు.

ఇరుగు.. పొరుగు..

ముంపు గ్రామాలుగా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ధర్నా

భూపాలపల్లిటౌన్: ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు 2 సమీపంలో ఉన్న కాలనీలకు ఓసీ గండం పొంచి ఉందని భావించిన ఆయా కాలనీలవాసులు సోమవారం ఆ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 2వ గనిని ఓసీ ప్రాజెక్టుగా మార్చిన విషయం విధితమే. కాగా ఈ ప్రాజెక్టు కింద ఫక్కీర్‌గడ్డ, ఆకుదారివాడ, సెగ్గంపల్లి, కాకతీయకాలనీ, గాంధీనగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్, తదితర కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉంది. అయితే ఓసీ ప్రాజెక్టు కింద తమ కాలనీలను ముంపు గ్రామాలుగా గుర్తించి తమ ఇళ్లకు నష పరిహారం చెల్లించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలు కొనసాగుతాయని హెచ్చరించారు. దీంతో ఓసీ అధికారులు ఏరియా జీఎంకు సమాచారం అందించారు. ఆయన సమస్యలపై మాట్లాడుతానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జిముడ శంకర్, బుర్ర మనోజ్, బిక్షపతి, రాజయ్య, సమ్మయ్య, రఘుపాల్, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధమవుతున్న సంఘాలు

● సెప్టెంబర్ 2వ వారంలో గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం

(ఆంధ్రజ్యోతి, మంచిర్యాల)

సింగరేణిలో యూనియన్ ఎన్నికలకు కార్మిక సంఘాలు సిద్దమవుతున్నాయి. సెప్టెంబర్ రెండో వారంలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ మేరకు కేంద్ర కార్మిక శాఖ రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే కేంద్ర కార్మిక శాఖ హైదరాబాద్‌లో డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ శ్యాంసుందర్‌రావును ఎన్నికల అధికారిగా నియమించింది. ఆగస్టులో యూనియన్‌తో, సింగరేణి యాజమాన్యంతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించి అందులో తేదీని ప్రకటించే అవకాశం ఉంది. మొత్తం 13 నుంచి 17 సంఘాలకు పోటీ చేసే అవకాశం ఉంది. టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్, టీఎన్‌టీయూసీ, ఐఎఫ్‌టీయూ తదితర కార్మిక సంఘాలు పోటీలో ఉండే అవకాశం ఉన్నది. ఎలాగైనా మరోసారి గుర్తింపును సాధించాలని టీబీజీకేఎస్ తమ శ్రేణులను సిద్ధం చేస్తుండగా ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, ఐఎన్‌టీయూసీలు గుర్తింపును సాధించాలని పట్టుదలతో ఉన్నాయి. ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ మద్యన ఎన్నికల పొత్తు ఉండే అవకాశం ఉన్నది. ఇప్పటికే కేంద్ర స్థాయిలో ఇందుకు సంబంధించి చర్చలు కూడా జరిపారు. బీఎంఎస్, సీఐటీయూ, విప్లవ కార్మిక సంఘమైన ఐఎఫ్‌టీయూ కూడా ఎన్నికల్లో తమ సత్తా చాటాలని భావిస్తున్నాయి. ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న జేబీసీసీఐ సమావేశాల్లో బొగ్గుగని కార్మికుల పదో వేతన ఒప్పందాన్ని చేసుకొని కార్మికులలో ప్రచారానికి వెళ్లాలని జాతీయ కార్మిక సంఘాలు భావిస్తున్నాయి. ఎన్నికల ముందే వారసత్వ ఉద్యోగాలకు సంబంధించి కోర్టు ఆదేశాలకు అనుగుణంగా అమలు చేయించడానికి టీబీజీకేఎస్ ప్రయత్నాలు చేస్తోంది. ఈసారి గుర్తింపును సాధించాలని ప్రధాన కార్మిక సంఘాలన్ని కూడా పోటీ పడనున్నాయి. ఎన్నికలను వెంటనే జరపాలని, సింగరేణి యాజమాన్యం కూడా కేంద్ర కార్మిక శాఖకు లేఖ అందించింది. జాతీయ కార్మిక సంఘాలు కూడా వెంటనే ఎన్నికలు జరపాలని, అయితే 4 సంవత్సరాల గుర్తింపు యూనియన్ కాలపరిమితిని రెండు సంవత్సరాలకు కుదించాలని, కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయను ఇటీవలే ఢీల్లిలో కలిసి జాతీయ కార్మిక సంఘాలు విజ్ఞప్తి చేశాయి.




సమావేశంలో పాల్గొన్న అధికారులు, కలెక్టర్

సబ్సిడీ గొర్రెలకు మందులు పంపిణీ చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆర్వీ కర్ణన్

మంచిర్యాల క్రైం: సబ్సిడీ గొర్రెలకు మందులు, వ్యాక్సిన్ పంపిణీ చేయాలని కలెక్టర్ ఆర్వీకర్ణన్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేకాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజలతో మమేకంకావాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాల్లో గొర్రెల యూనిట్లను సందర్శిస్తూ అవసరమైన మందులను, వ్యాక్సిన్‌ను పంపిణీ చేయాలని సూచించారు. ప్రతిచెరువులో ఈసారి పారదర్శకంగా చేపపిల్లలు వదలాలని, చెరువుల్లోకి 80 శాతం నీళ్లు వచ్చాకే ఈ కార్యక్రమం చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సాఫీగా జరిగేలా చూడాలన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని, రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో శిశు మరణాలను తగ్గించాలని, వచ్చే నెల 17 నుంచి మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ 9 నెలల మొదలు 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వేయించాలని, ఇందుకోసం వైద్య,ఆరోగ్యశాఖ విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అంగన్‌వాడీకేంద్రాలు, పాఠశాలల భాగస్వామ్యం తప్పనిసరి చేయాలని ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం నిర్మాణాలు వేగవంతం కావాలని, గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇం డ్లకు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. అంగన్‌వాడీ, గ్రామీణాభివృద్ధి సిబ్బంది, జూనియర్ కళాశాల లెక్చరర్లు వయోజనులకు విద్య నేర్పించాలన్నారు. తల్లిపాల వారోత్సవాలను 1 నుంచి 7 వరకు జరపాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీఓ సత్యనారాయణరెడ్డి, డీఎంహెచ్ఓ, డీఆర్‌డీఓ వెంకటి, డీసీఓ సంజీవరెడ్డి, ఆర్ అండ్ బీ విశ్వనాథం, డీపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల హెల్త్‌కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల టౌన్: జిల్లావ్యాప్తంగా వివిధ పత్రికలు, చానళ్లలో పనిచేస్తున్న నాన్ అక్రిడేటెడ్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులకు హెల్‌కార్డుల జారీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పౌరసంబంధాలశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నాన్ అక్రిడేటేడ్ వర్కింగ్, రిటైర్డు జర్నలిస్టులు ఈ నెల 16వ తేదీలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. పూర్తిచేసిన ధరఖాస్తు ఫారంతోపాటు గుర్తింపు కార్డు, అపాయింట్‌మెంట్ లెటర్ జతచేయాలని సూచించారు. వివరాలకు డీపీఆర్వో కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

న్యూపా శిక్షణలో డీఈఓ

మంచిర్యాల టౌన్: న్యూ ఢిల్లీలోని న్యూపా (నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ ఎడ్యూకేషన్ ప్లానింగ్) క్యాంపస్‌లో జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభంకాగా వివిధ రాష్ట్రాల నుంచి 37 మంది డీఈఓలు హాజరయ్యారు. ఇందులో జిల్లావిద్యాధికారి రవికాంత్‌రావు పాల్గొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాఠశాలల స్థితిగతులు, పర్యవేక్షణ, తనిఖీలు, నిధుల వినియోగం, నాయకత్వపు లక్షణాలు, బోధనలో నూతన పద్ధతులు, సిబ్బందితో పని చేయించడం, పరిపాలన మొదలుగు అంశాలపై శిక్షణ కొనసాగుతుందని ఆయన తెలిపారు.



శిక్షణ తరగతుల్లో పాల్గొన్న డీఈఓ రవికాంత్‌రావు

పంచాయతీల్లో పడకేసిన ఈ-పాలన!

● కానరాని ఆన్‌లైన్ సేవలు ● ఆపరేటర్లు లేక నిరుపయోగంగా కంప్యూటర్లు
● ఉన్నచోట నెలల తరబడి జీతాలు కరువు ● పాత పద్ధతిలోనే కార్యకలాపాలు
● ప్రక్రియ కొనసాగుతుందంటున్న అధికారులు

ఆంధ్రజ్యోతి, మంచిర్యాల: జిల్లాలోని గ్రామపంచాయతీలు ఈ- పాలనకు నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది అలసత్వంతో గ్రామీణులకు ఆన్‌లైన్ సేవలు అందించాలనే సర్కారు లక్ష్యం నెరవేరడం లేదు. సత్వర సేవలు, పరిపాలనా సౌలభ్యం కోసం చేపట్టిన ఈ ప్రక్రియ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కంప్యూటర్లు మూలనపడ్డాయి. కొన్నిచోట్ల ఆపరేటర్లను నియమించలేదు. నియమించిన చోట జీతాలు చెల్లించడం లేదు.

● సత్వర పౌరసేవలే లక్ష్యంగా..

గ్రామపంచాయతీల్లో సత్వర, పారదర్శక సేవలే లక్ష్యంగా 2015 అక్టోబరు 2న రాష్ట్రప్రభుత్వం ఈ పంచాయతీలకు శ్రీకారం చుట్టింది. గుజరాత్, కేరళరాష్ట్రాల మాదిరి అందరికీ ఆన్‌లైన్ సేవలందిస్తామని అప్పట్లో మంత్రి కేటీఆర్ ప్రకటించారు. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్ రూపొందించారు. అత్యాధునిక వీశాట్ ఫైబర్ ఆప్టికల్ టెక్నాలజీ ద్వారా సేవలందేలా ప్రణాళికలు రూపొందించారు. ఈ-పంచాయతీ వ్యవస్థ ప్రారంభించి రెండేళ్లవుతున్నా జిల్లాలో పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలో 866 గ్రామ పంచాయతీలుండగా, వీటిని 560 క్లస్టర్లుగా విభజించారు. తొలివిడత 145 క్లస్టర్లకుగాను 202 కంప్యూటర్లను (ఒక్కదాని విలువ రూ.70 వేలు) పంపిణీ చేశారు. ఔట్‌సోర్సింగ్ విధానంతో ఆపరేటర్లను తీసుకొని, వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. తొలివిడతలో ఎంపికైన గ్రామపంచాయతీల్లో కొన్నిచోట్ల మాత్రమే ఆన్‌లైన్ సేవలు కొనసాగుతున్నాయి. వీటి నిర్వహణ బాధ్యతను కార్వీ అనే ప్రైవేటు సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ ఒప్పంద కాల పరిమితి ముగిసిపోవడంతో ఆపరేటర్లకు జీతాలు అందడం లేదు. 14వ ఆర్థిక సంఘం నుంచి జీతాలు ఇవ్వాలని ప్రభుత్వం నుంచి తాజాగా ఆదేశాలు జారీ చేసినప్పటికీ సర్పంచులు జీతాలు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఫలితంగా నెలల తరబడి జీతాలు రాక ఆపరేటర్లు అలమటిస్తున్నారు. రెండో విడత 415 క్లస్టర్లను ఎంపిక చేశారు. 435 కంప్యూటర్లు పంపిణీ చేశారు. కానీ ఇప్పటికీ ఆపరేటర్లను నియమించలేదు. దీంతో కంప్యూటర్లన్నీ అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మరి కొన్ని గ్రామాల్లో సర్పంచులు తమ సొంతానికి కంప్యూటర్లను వాడుకుంటున్నారనే ఆరోపణలున్నాయి.

● పాత పద్ధతితో పాట్లు

ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి రాకపోవడంతో గ్రామపంచాయతీల్లో కార్యకలాపాలన్నీ మాన్యువల్ పద్ధతిలోనే కొనసాగుతున్నాయి. దీంతో ఏదైనా సమస్యతో వెళ్లిన గ్రామీణులకు, రోజుల తరబడి తిప్పుకోవడం పరిపాటిగా మారింది. రికార్డులు వెతకాల్సి రావడం, వెతికినా దొరక్కపోవడం సిబ్బందికి తలనొప్పిగా తయారైంది. ఇంటిపన్నులు, వివిధ అనుమతి పత్రాలు, నల్లా బిల్లులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు.. ఇలా ఏది కావాలన్నా అధికారులు రాసివ్వాల్సి వస్తున్నది. ఇలా ఇప్పటికీ 29 అంశాలకు సంబంధించిన పనులన్నీ పాత పద్ధతిలోనే సాగడం ప్రజలకు శాపంగా మారింది.

● బ్రాడ్‌బ్యాండ్ లేని గ్రామాల్లో ప్రశ్నార్థకం

ఈ-పంచాయతీల ఏర్పాటుకు నెట్‌వర్క్ సమస్య కూడా వస్తున్నది. ఆన్‌లైన్ సేవలు అందించేందుకు బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్‌తో కనెక్షన్ ఇవ్వాల్సి ఉంది. మొదటి విడతలో ప్రారంభించిన కొన్ని ఈ-పంచాయతీల్లో బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం లేక సేవలు అంతంతమాత్రంగానే అందుతున్నాయి. కొన్నిచోట్ల మూతపడ్డాయి. జిల్లాలో 62 గ్రామపంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం లేదు. ముందు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పిస్తే తప్ప ఈ పంచాయతీ సేవలు అందే అవకాశం లేదు.

● ప్రక్రియ కొనసాగుతున్నది
-చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి, మంచిర్యాల



జిల్లాలో ఈ-పంచాయతీ ప్రక్రియ కొనసాగుతున్నది. 120 క్లస్టర్లలో ఆన్‌లైన్ సేవలు అందేలా ప్రణాళికలు రూపొందించాం. ప్రస్తుతం ఉన్న అడ్డంకులను అధిగమిస్తూ ముందుకుసాగుతున్నాం. ముందుగా పెద్ద పంచాయతీల్లో సేవలు అందేలా చర్యలు చేపడుతున్నాం. మండల స్థాయిని బట్టి మండలానికి ఒకటి గానీ రెండు గానీ సమగ్రసేవా కేంద్రాలను ఏర్పాటుచేస్తాం. దాదాపు అన్ని పంచాయతీలకు కంప్యూటర్లు అందజేశాం. జిల్లాలో 62 బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం లేని పంచాయతీలున్నాయి. అలాంటి చోట్ల ఏమిచేయాలనే విషయమై ఉన్నతాధికారులతో చర్చిస్తున్నాం. ఈ-పంచాయతీల నిర్వాహణను విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్స్ ద్వారా నిర్వహిస్తాం. ఆపరేటర్లకు 14వ ఆర్థిక సంఘం నుంచి జీతాలు ఇచ్చుకోవచ్చు. మండలంలో ఒకటి రెండు కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని పంచాయతీలకు అందుబాటులో ఉండేలా చూస్తాం. జీతాలు అన్ని పంచాయతీలు తలోకొంత ఇవ్వాల్సి ఉంటుంది.

అక్కడ వృథా.. ఇక్కడ వ్యథ!

● శిథిలావస్థలో కొండాపూర్ ప్రాథమిక పాఠశాల
● నేటికీ ప్రారంభానికి నోచుకోని కొత్త భవనం
● భయం గుప్పిట్లో విద్యార్థులు




ప్రాథమిక పాఠశాల ఆవరణలో కొనసాగుతున్న చదువులు, పెచ్చులూడుతున్న తరగతి గది పైకప్పు

దండేపల్లి: దండేపల్లి మండలం కొండాపూర్‌లో 2011లో రూ.10.6 లక్షల ఆర్వీఎం(రాజీవ్ విద్యామిషన్) నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనం నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ బోరు వేసినప్పటికీ మోటారు బిగించకపోవడంతో నీటి సౌకర్యం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో ప్రస్తుతం ఇది వృథాగా పిచ్చిమొక్కలతో దర్శనమిస్తుండగా, ప్రజాధనమంటే లెక్కలేనితనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

● బిక్కుబిక్కుమంటూ చదువులు

కొత్త భవనం వినియోగంలోకి రాకపోవడంతో విద్యార్థులు పాత భవనంలోనే చదువుకుంటున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 30 మంది విద్యార్థులున్నారు. అన్ని తరగతులకు కలిపి కేవలం రెండే గదులున్నాయి. భవనం కాస్తా శిథిలావస్థకు చేరడంతో పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో ఉపాధ్యాయులు చిన్నారులను వరండాలోనే కూర్చోబెట్టి పాఠాలు బోధిస్తున్నారు. దాని పరిస్థితి కూడా బాగాలేకపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి, కొత్త భవనంలోకి తరలించాలని కోరుతున్నారు.

● తరగతి గదిలో కూర్చోవాలంటే భయమేస్తున్నది
-దాసరి జాన్, 5వ తరగతి



పాఠశాలలోని గదులు బాగాలేవు. పై నుంచి పెల్లలు పడుతున్నయి. ఇక్కడ కూర్చోవాలంటే భయమేస్తున్నది. గోడలన్నీ బీటలువారి వర్షం కురిసినప్పుడల్లా లోపలికి నీళ్లు వస్తున్నయి. కొత్త పాఠశాల వద్ద బోరు బాగా చేయించి, మమ్మల్ని అక్కడికి పంపించాలె.

● వరండాలో, చెట్టు కింద కూర్చుంటున్నం
- ఇప్ప కీర్తిన, 4వ తరగతి



మా పాఠశాల గదులు బాగాలేవు. పై కప్పు నుంచి పెచ్చులూడి పడుతున్నాయి. దీంతో మేము వరండాలో, చెట్టు కింద కూర్చొని చదువుకుంటున్నం. సమస్యలు పరిష్కరించి, కొత్త బడికి పంపాలె.

● ఉన్నతాధికారుల దృష్టికి..
- బొలిశెట్టి రాజయ్య, మండల విద్యాధికారి

కొండాపూర్ ప్రాథమిక పాఠశాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఆర్వీఎం నిధులతో నిర్మించినప్పటికీ కాంట్రాక్టర్ తాగునీటి వసతి ఏర్పాటు చేయకపోవడంతో ఇక్కడికి తరలించలేకపోతున్నాం. మరోసారి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా.



శిథిలావస్థకు చేరిన పాత పాఠశాల భవనం

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.


మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్ఎమ్ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.


అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'
- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి


1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

ఆగస్టు 4న
బ్రహ్మాండమైన విడుదల

AFTER కుమారి 21F
SUKUMAR presents
Sukumar writings

దర్శకుడు
His passion.. her love...



STORY, SCREENPLAY, DIALOGUES & DIRECTION JAKKA HARI PRASAD
PRODUCERS BVCSP VIJAYA KUMAR THOMAS REDDY ADURI RAVI CHANDRA SATTI
MUSIC SAI KARTHEEK CINEMATOGRAPHY PRAVEEN ANUMOLU EDITING SATYA GIDUTURI EXECUTIVE PRODUCER RAKESH KOLA ART B RAMCHANDAR SINGH
ADITYA MUSIC

సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్‌రోడ్స్

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

రాధికా - వరంగల్	**అశోకా** - నిజామాబాద్	**కృష్ణ** ప్రియ ఎ/సి - కోదాడ
నర్తకి ఎ/సి - ఖమ్మం	**వెంకటాద్రి** - మహబూబ్‌నగర్	**శ్రీనివాస** - సిద్దిపేట
రాజా డీలక్స్ - కరీంనగర్	**తేజా** మ్యాక్స్ - సూర్యాపేట్	మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆగస్టు 4న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శాంతి 70 ఎంఎం ఎ/సి నారాయణగూడ

సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
సత్యం 70 ఎంఎం ఎ/సి - అమీర్‌పేట
ASIAN LAXMIKALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్
అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట్	**స్వప్న** 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్	**శ్రీరామా** ఎ/సి - బహదుర్‌పురం
రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి	**శ్రీదేవి** 70 ఎ/సి - చిలకలగూడ
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్	**భుజంగా** 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం	**జ్యోతి** 70 ఎ/సి - ఐడిఎ బొల్లారం
సాయిరంగా ఎ/సి - మియాపూర్	**నర్తకి** 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
సంపూర్ణ 70 ఎ/సి - వనస్థలిపురం	**రుక్మిణి** 70 ఎ/సి - పటాన్‌చెరు
నాగేంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్	**శారాదా** 70 ఎంఎం ఎ/సి - కాప్రా
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ	**వెంకటసాయి** 70 ఎంఎం ఎ/సి - కీసర
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి	**వెంకటేశ్వర** 70 ఎ/సి - వలిగొండ
సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం	

వెంకటరామా - వరంగల్	**వెంకటేశ్వర** - తొర్రూర్	**శివం** 70 ఎ/సి - సారపాక	**కృష్ణా** ఎ/సి - నందిపేట్	**పార్థసారథి** - కల్వకుర్తి	**ఓంకార్** - భువనగిరి	**తిరుమల** కాంప్లెక్స్ - సిసిసి నస్‌పూర్
సుందర్ మ్యాక్స్- ఖమ్మం	**నారాయణ** డీలక్స్ - హసన్‌పర్తి	**శ్రీనివాస** - గోదావరిఖని	**వెంకటేశ్వర** - పిట్లం	**శ్రీదేవి** 70 ఎ/సి - కొత్తకోట	**సాయికృష్ణ** - కోదాడ	**సితారా** - సంగారెడ్డి
తిరుమల - కరీంనగర్	**సూర్యా** కళామందిర్ - నెక్కొండ	**శ్రీనివాస** ఎ/సి - జగిత్యాల	**వెంకటేశ్వర** - దర్పల్లి	**మహేశ్వరి** - నారాయణపేట్	**అంజిరెడ్డి** - చౌటుప్పల్	**వెంకటేశ్వర** - సిద్దిపేట
శ్రీనివాస - మహబూబ్‌నగర్	**విజయభాస్కర్** - భద్రాచలం	**లక్ష్మి** 70 ఎ/సి - సిరిసిల్లా	**సాయిబాబా** - షాద్‌నగర్	**వెంకటరమణ** - మక్తాల్	**శ్రీనివాస** - హుజూర్‌నగర్	**వెంకటేశ్వర** - నారాయణ్‌ఖేడ్
పివిఎన్ సినీమ్యాక్స్ - నల్గొండ	**సాయిబాలాజీ** - సత్తుపల్లి	**శ్రీనివాస** ఎ/సి - చొప్పదండి	**రాఘవేంద్ర** - జడ్చర్ల	**వెంకటేశ్వర** - వనపర్తి	**లక్ష్మి** - యాదగిరిగుట్ట	**చంద్రా** ఎ/సి - తాండూర్
నటరాజ్ - ఆదిలాబాద్	**విశ్వరూప** - కొత్తగూడెం	**వెంకటేశ్వర** - హుస్నాబాద్	**పార్థసారథి** - కల్వకుర్తి	**నవరంగ్** - గద్వాల్	**లక్ష్మి** 70 ఎ/సి - మాల్	**సందీప్** - గంగావతి
సాగర్ ఎ/సి - మెదక్	**వేణుగోపాల్** - పాల్వంచ	**వెంకటేశ్వర** - కమాన్‌పూర్	**శ్రీదేవి** ఎ/సి - కొత్తకోట	**లక్ష్మి** 70 ఎ/సి - కోస్గి	**తారా** సినీమాస్ - మోత్కూర్	మరియు మీ అభిమాన థియేటర్లలో
విజయ - హన్మకొండ	**సీతారామా** - ఇల్లందు	**ప్రియా** ఎ/సి - కామారెడ్డి	**మహేశ్వరి**- నారాయణపేట్	**రాఘవ** - మిర్యాలగూడ	**వెంకటేశ్వర** - వలిగొండ	
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	**వాసవి** ఎ/సి - వైరా	**లక్ష్మి** ఎ/సి - ఎల్లారెడ్డి	**రాఘవేంద్ర** - దేవరకద్ర	**నవ్య** ఎ/సి - సూర్యాపేట	**మయూరి** - మంచిర్యాల	RK Media - 7799777904

SUPER HIT నేడే చూడండి



దేవి ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.15,1.00,5.30,8.00,10.45
PVR 10.05,12.55,4.10,7.25,10.40
PVR 10.00,1.05,7.20,11.00
PVR 10.30,1.05,4.10,7.25,10.40
PVR 10.00,11.35,1.15,4.30,7.45,11.00
INOX 10.00,1.55,4.25,7.40,10.00
INOX 10.35,1.45,6.55,10.10
Cinemax AMEERPET 10.00,1.20,7.30,10.40
Cinemax SHAMEERPET 10.00,1.20,7.30,10.40
Cinépolis - కూకట్‌పల్లి 11.00,1.20,4.40,7.20,10.45
Cinépolis మల్కాజ్‌గిరి 10.00,1.10,4.20,7.40,10.50
Cinépolis అత్తాపూర్ 11.00,2.00,4.30,7.50,10.30
TIVOLI SECUNDERABAD 10.50,1.50,4.50,10.20
Cine Planet - కొంపల్లి 10.20,1.25,4.30,7.25
ఎ/సి - 10.00,1.10,7.40,10.30
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.15,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.20,4.30,7.10,10.30
CINEPRIDE మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.30,1.30,4.20,7.25,10.30
ASIAN అత్తాపూర్ 10.30,1.35,4.30,7.35,10.40
ASIAN RADHIKA - కాప్రా 10.30,1.30,4.35,7.25,10.45
ASIAN దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.00
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00,6.00
MULTIPLEX 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN చింతల్ 11.15,2.30,6.15,9.30
ASIAN హన్మకొండ 10.30,1.30,4.35,7.40,10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎస్2 సినిమాస్ - వరంగల్

SVC CINEMAS మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
బ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తారకరామ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంతోష్ ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీలత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళా ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి మూవిమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00

శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శారద ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 12.00,3.00,7.00,10.00

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
కృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | **SVC కృష్ణ** కళామందిర్ - జనగాం | **SVC శ్రీతిరుమల** ఎ/సి - ఖమ్మం
Dolby Atmos Sound System

వరంగల్

జెమిని ఎ/సి - వరంగల్
అశోక్ ఎ/సి - హన్మకొండ
శాంభవి - కాజిపేట
ముకుంద్ - మహబూబాబాద్
అరవింద్ - నర్సంపేట
ఆనంద్ - భుపాలపల్లి
కాకతీయ - పరకాల
అశ్విన్ కళామందిర్ - తొర్రూర్
శాంతి ఎ/సి - మర్రిపెడ
లక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
తిరుమల - ములుగు
శ్రీ లక్ష్మి ఎ/సి - డోర్నకల్
సూర్య కళామందిర్ - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
నారాయణ - హసన్‌పర్తి
మోహన్ - కేసముద్రం
భారతీయ - వర్ధన్నపేట
మెహర్‌రంగ - పసర
అన్నపూర్ణ - చెల్పూర్
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
బాలాజీ ఎ/సి - చేర్యాల

ఖమ్మం

పూర్ణ - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రాచలం
శ్రీనివాస - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూరు
లలిత ఎ/సి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస - మధిర
వాసవి 70 ఎ/సి - వైరా
శివం ఎ/సి - సారపాక
బాలాజీ ఎ/సి - దమ్మపేట
శ్రీదుర్గా ఎ/సి - బోనకల్
లక్ష్మీనరసింహా - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం
వెంకటలక్ష్మి ఎ/సి - చెర్ల
సాయిసుమన్ - అశ్వారావుపేట
శాంతి - పాల్వంచ

కరీంనగర్

సాయికృష్ణ - కరీంనగర్
ఊర్వశి- గోదావరిఖని
SVLS శ్రీరామా - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
సాయికృష్ణ- మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
శారదా కళామందిర్ - కమలాపూర్
శివరామకృష్ణ - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్
కిన్నెర ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్

దేవి ఎ/సి - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ ఎ/సి - నందిపేట్
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట
శ్రీనివాస ఎ/సి - భీంగల్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
పరమేశ్వర - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
మనోహర్ - నారాయణ్‌పేట్
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
భువనేశ్వర్ ఎ/సి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - మక్తాల్
రాఘవేంద్ర - దేవరకద్ర
లక్ష్మి 70 ఎ/సి - కోస్గి
సత్యనారాయణ - మద్దూరు
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - ఆమన్‌గల్
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

వెంకటేశ్వర - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
కిషోర్ - సూర్యాపేట
వెంకటేశ్వర - కోదాడ
కె.జె.ఆర్ - భువనగిరి
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబ - హుజూర్‌నగర్
వెంకటేశ్వర - దేవరకొండ
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి 70 ఎ/సి - మాల్
లక్ష్మి - యాదగిరిగుట్ట
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
వెంకటరమణ - నేరేడుచర్ల
తారా సినిమా - మోత్కూరు
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయిరాం - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
లక్ష్మి ఎ/సి మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
కమల ఎ/సి - భైంసా

మెదక్

గంగినేని ఎ/సి - మెదక్
బాలాజి ఎ/సి - సిద్దిపేట
నటరాజ్- సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
అనురాగ్ -జహీరాబాద్
యాదగిరి - గజ్వేల్
దేవి సిసి - నర్సాపూర్
సంతోష్ - రామయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్

రంగారెడ్డి

శైలజ ఎ/సి - వికారాబాద్
శాంత మహల్ - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
మణికంఠ - చేవెళ్ళ

రాయచూర్

పూర్ణిమ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
అపర్ణ ఎ/సి - మాన్వి
కొడాలి సంగమేశ్వర్ - సింధనూర్
లక్ష్మి 70 ఎ/సి - కర్తగి
సవిత - దేశాయ్‌క్యాంప్
భారత్ ఎ/సి - దేవదుర్గ
విజయ ఎ/సి - మస్కి
శ్రీలక్ష్మి ఎ/సి - కొప్పల్

మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ నేతల అరెస్ట్

● సిరిసిల్ల తరలివెళ్లకుండా ముందస్తుగా అదుపులోకి..

(ఆంధ్రజ్యోతి - మంచిర్యాల) : సిరిసిల్ల సభకు తరలివెళ్లకుండా జిల్లాలో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. మంచిర్యాల, శ్రీరాంపూర్, సీసీసీ, బెల్లంపల్లి, మందమర్రి, కాసిపేట, లక్షెట్టిపేట, జన్నారం తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

అరెస్టయినవారిలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, బెల్లంపల్లి కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మంచిర్యాలలో బుద్దార్థి రాంచందర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వంగల దయానంద్, చిట్ల సత్యనారాయణరెడ్డి, కోల్‌బెల్ట్ ప్రాంతంలో జీ వెంకటరమణ, సుంకి సత్యం, సతీష్, స్వామి తదితరులు ఉన్నారు. సుమారు వంద మందికి పైగా కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

డిప్యూటీ ఈఓ చారికి ఘన సన్మానం

మంచిర్యాల టౌన్: పదవీ విరమణ పొందుతున్న మంచిర్యాల ఉప విద్యాధికారి పీఏ వెంకట నరసింహాచారిని సోమవారం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా చారి అందించిన సేవలను వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కాగా చారిని సన్మానించిన వారిలో ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్, ఉపాధ్యాయులు గుండేటి యోగేశ్వర్, డి శ్రీనివాస్, నవీన్‌బాబు, శ్రీనివాసస్వామి, వెంకటరమణ, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

జైపూర్: మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి ఉప విద్యాధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పీవీఎన్ చారిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సోమవారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జైపూర్ మండలంలోని ముదిగుంట పాఠశాల ఆవరణలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ముక్క రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ముదిగుంట స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా, మండల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

కుంటాల జలపాతం అభివృద్ధికి కృషి

● సిద్దిపేట ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్



జలపాతాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్

నేరడిగొండ : తెలంగాణ నయగరా కుంటాల జలపాతం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని సిద్దిపేట ఎమ్మెల్సీ ఫారుఖ్‌హుస్సేన్ అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లాలోని కుంటాలజలపాతాన్ని ఆయన తిలకించారు. సహజ సిద్ధంగా ఏర్పడ్డ ఈ జలపాతాన్ని ఎంత చూసినా తనివి తీరదన్నారు. నేను ఊహించిన దానికంటే ఎక్కువ అందమైన జలపాతం, చుట్టూ అడవిని తనివితీరా చూస్తే రోగాలు కూడా నయమవు తాయన్నారు. 60-70 సంవత్సరాలు ఆంధ్రా పాలకులు పాలించినా ఈ జలపాతాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తుండగా, రూ. 12 కోట్ల వ్యయంతో రహదారి మంజూరుతో పాటు పర్యాటక శాఖ రిసార్ట్ మంజూరుకు కృషి చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన బాల్య స్నేహితుడని, ఆయన దృష్టికి కుంటాల జలపాతం సమస్యలు తీసుకెళ్లి అభివృద్ధి కోసం మరిన్ని నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి కూడా పర్యాటకులు వస్తున్నందున జలపాతం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు పాకాల రాంచందర్, సిద్దిపేట మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు సికిందర్, నాయకులు ఆకుల కిష్టయ్య, బుచ్చన్న, కాశీనాథ్, ఎఫ్ఆర్‌వోలు గులాబ్‌సింగ్, హిదాయత్ ఆలీ, హెడ్‌కానిస్టేబుల్ కాత్లె రమేష్, ఎఫ్‌బీవో రాజు, పీసీ విఠల్ ఉన్నారు.



ప్యాడ్ పక్కన వేలాడదీసిన సీసా

సీస గంటతో పక్షులు హుష్...

మొక్కజొన్న చేనులోకి పక్షుల రాకను అడ్డుకునేందుకు ఓ రైతు చేసిన ప్రయోగమిది. కర్రకు సీసాను, ప్యాడ్‌కు బండరాయిని కట్టాడు. గాలికి ప్యాడ్ ఊగినప్పుడుల్లా సీసాకు రాయి తగిలి, విచిత్రమైన శబ్దం వస్తున్నది. దీంతో పంట చేనుపై పక్షులు వాలడం లేదు. చెన్నూర్ ముఖద్వారంలో జగ్దల్‌పూర్ రహదారి పక్కన ఇది 'ఆంధ్రజ్యోతి' కంటపడింది.

\- ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫోటోగ్రాఫర్, మంచిర్యాల

పొలాల్లో వెరీ 'వరీ' బిజీ!

- బోరుబావుల కింద ఊపందుకున్న నాట్లు
- పనుల్లో నిమగ్నమైన అన్నదాతలు

వానలు ముఖం చాటేసినా రైతన్న మాత్రం వెనక్కి తగ్గడం లేదు. వరుణ దేవుడిపై భారం వేస్తూ ఆశల సాగుకు సిద్ధమయ్యాడు. దండేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బోర్లు, వ్యవసాయ బావుల కింద వరి నాట్లు వేస్తున్నారు. దున్నడం, ఒడ్లు చెక్కడం, ఒడ్లు పెట్టడం, నారు పీకడం, నాటువేయడం లాంటి పనుల్లో బిజీగా గడుపుతున్నారు. నాట్లు ముమ్మరంగా సాగుతున్నా, ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోతే చి'వరి'కి ఎలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందోనని లోలోపల ఆందోళన చెందుతున్నారు. - దండేపల్లి



మెకాసిగూడ గ్రామ శివారులో నాటేస్తున్న మహిళలు



నాగసముద్రం శివారులో గొర్రుకొడుతున్న రైతు



దండేపల్లి శివారులో ట్రాక్టర్‌తో జాంబు కొడుతూ..



మామిడిపల్లిలో పొలం గట్టుపై వరినారుతో మహిళలు



ఎడ్ల బండిపై పొలానికి పైపులు తీసుకువస్తున్న రైతు

వర్షాలు కురవాలని కప్పతల్లి ఆట



ఆసిఫాబాద్‌లో కప్పతల్లి ఆట ఆడుతున్న వ్యాపారులు

ఆసిఫాబాద్ : పదిహేను రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని, వర్షాలు కురవాలని సోమవారం ఆసిఫాబాద్ పట్టణంలో ఫర్టిలైజర్ దుకాణాల వ్యాపారులు కప్పతల్లి ఆటలు ఆడారు. ఈ సందర్భంగా కర్రకు కప్పను కట్టి ప్రదర్శన చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కప్పతల్లి ఆటతో ఊరేగింపు చేపట్టారు. వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, కప్పతల్లి ఆడితే వర్షాలు కురుస్తాయన్న నమ్మకంతో కప్పతల్లి ఆట ఆడినట్లు వ్యాపారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారులు తాటిపెల్లి శ్రీను, పుల్లూరి శ్రీనివాస్, దిలీప్, సాయిని సంతోష్, ఆశిష్, ఫీల్డ్ సిబ్బంది సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

రెబ్బెన : రెబ్బెన మండలం తక్కల్లపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రోళ్లపాడు గ్రామంలో సోమవారం వర్షాలు కురవాలని నీల వరుడు దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరు బాజాబజంత్రీలతో దేవున్ని వర్షాల కోసం కొలిచారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా వర్షాలు కురిసినట్లైతే పంటలు పండే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు చిన్నయ్య, గ్రామ పెద్దలు గుండయ్య, మల్లయ్య, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.